

5లో

కొండగట్టులో అంగరంగ వైభవంగా

# అంజన్న జయంతోత్సవాలు




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 12, మే 2026 | 16 పేజీలు





2లో

# లోడింగ్.. లోడింగ్...

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: చికెన్ వ్యర్థాలతో కొనసాగుతున్న అక్రమ దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్థిల్లుతుండటంలో నగరంలో పేరొందిన మహామహులతో పాటు కొంతమంది అధికారులు, హస్తాలు కూడా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోపలే జరుగుతున్న నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న చికెన్ లోడింగ్ వ్యవహారం అధికారులు దృష్టికి రాలేదంటే ఏదో మతలబు జరిగిందనేది అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తం అవుతున్నాయి. అయితే కనుచూపు మేరలో జరుగుతున్న చికెన్ వ్యర్థాల తరలింపు వ్యవహారం కరీంనగర్ టూ ఆంధ్రా చేపల చెరువుల వరకు విస్తరించడంలో నాయకులు, అధికారులు వారివంతు పాత్ర సమర్థవంతంగా పోషిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తుంది. చికెన్ వ్యర్థాల అక్రమ దందాపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

## చికెన్ వ్యర్థాల అక్రమ దందా
## చింతకుంట కేంద్రంగా రవాణా
## పైసలే పరమావధి




మావోయిస్టులు పట్టుబడ్డ రైల్వే కోటర్స్

2లో



నలుగురు మావోయిస్టుల అరెస్టు..

# తెలంగాణలో కలకలం..

గడువు ముగిసిన కదలికలు ఆగిపోలే..

పట్టుబడ్డ వారిలో ఒక మహిళ నక్సలైట్‌తో పాటు మరో ముగ్గురు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: భారతదేశంలో సంవత్సరాల తరబడి 16రాష్ట్రాలలో 200పై చిలుకు జిల్లాలలో మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంస్థలు కేంద్ర ప్రభుత్వంతో పాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు జనదన్ సర్కార్ పేరుతో సమాంతర ప్రభుత్వాలను నడిపిన మావోయిస్టు పార్టీని ఎన్‌డిఏ ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలలో మావోయిస్టుల కార్యకలాపాలు దేశ అంతర్గత భద్రతకు ముప్పుగా వాటిల్లాయన్న తలంపుతో నిర్దిష్టమైన ప్రణాళికలతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో ఆపరేషన్ కగార్ 1, 2 పేరుతో మార్చి 31 2026 కల్ల టార్గెట్ చేసి ఆ సమయానికన్న ముందే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశించిన దానికన్న మంచిఫలితాలనే పొందాయి.

## అద్భుత బలశాలి హనుమంతుడు

2లో




# అద్భుత బలశాలి హనుమంతుడు

## కార్యసాధకుడు, మహా జ్ఞాన సంపన్నుడు

## హనుమాన్ చాలీసా పారాయణం

## అభిషేకాలు, ఆకు పూజకు ప్రాధాన్యత

## కేసరి నందనుడు, అంజనీ పుత్రుడు

## హనుమజ్జయంతికి ఆలయాలు ముస్తాబు

**మల్యాల, ప్రభాతవార్త:** శ్రీరామచంద్రుడికి నమ్మిన బంటు. ధైర్యశాలి. ఎక్కడ రామనామం వినిపిస్తుందో అక్కడ ఆంజనేయుడు ఉంటాడు. శ్రీరాముని కీర్తన జరిగే చోట హనుమంతుడు పులకితుడై అంజలి జోడించి ఉంటాడు. శ్రీరామచంద్రుడికి అత్యంత విధేయుడు. విశ్వాస పాత్రుడు. శ్రీరామ బంటుగా పేరు ప్రఖ్యాతలు గడించాడు. నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. సంవత్సరంలో రెండుసార్లు హనుమాన్ జయంతి వస్తుంది. జిల్లాల్లో శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ కోదండ రామస్వామి ఆలయాల్లో హనుమ జయంతి వేడుకలు ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పలుచోట్ల సోమవారం హనుమజ్జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఏకాహం కార్యక్రమాలను ప్రారంభించారు. సోమవారం వేకువ జామున ప్రారంభించిన ఏకాహం మంగళవారం వేకువజామున ముగుస్తాయి. ఆ తర్వాత హనుమ జయంతి వేడుకలను ప్రారంభించేందుకు నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. స్వామివారికి పంచామృత పలరసాలతో అభిషేకాలు నిర్వహిస్తారు. అరటి పండ్లతో విశేషాలంకరణ చేస్తారు. తమలపాకులతో భక్తిశ్రద్ధలతో ఆకు పూజ నిర్వహిస్తారు. అన్నదాన కార్యక్రమాలను చేస్తారు. ఈ కార్యక్రమాలన్నీ నిర్వహించేందుకు ఆలయాల్లో నిర్వాహకులు ఏర్పాట్లను సిద్ధం చేశారు. ప్రతి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయాలు ఉన్నాయి. ఆంజనేయ స్వామి దేవాలయాలు లేని గ్రామాల్లో శ్రీ కోదండరామస్వామి దేవాలయాలు ఉన్నాయి. దీంతో హనుమజ్జయంతి వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో హనుమాన్ జయంతి వేడుకలను చైత్రమాసంలో శుద్ధ పౌర్ణమి రోజు జరుపుకుంటారు. మరికొన్ని ప్రాంతాల్లో వైశాఖ మాసంలో దశమి రోజు నిర్వహిస్తారు. యత్ర, యత్ర రఘునాథ కీర్తనం, తత్ర తత్ర కృతమస్త కాంజలీమ్, భాష్ప వారి పరిపూర్ణ లోచనం, మారుతి సమత రాక్షసాంతకమ్ అంటే శ్రీరాముని కీర్తన జరిగే చోట హనుమంతుడు పులకితుడై అంజలి జోడించి ఉంటాడు. హనుమాన్ జయంతి రోజున సూర్యోదయం సమయంలో ఆంజనేయ స్వామిని ఆరాధిస్తారు. భక్తులంతా ప్రత్యేక ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. నేలపైనే నిద్రిస్తారు. బ్రహ్మచర్యాన్ని అనుసరిస్తారు. వేకువజామున స్నానాలను ఆచరించి పూజా మందిరంలో, ఆలయాల్లో హనుమంతుడికి పూజలు చేస్తారు. హనుమాన్ చాలీసా చదువుతారు. సుందరాకాండ పారాయణంతోపాటు ఆంజనేయ స్వామి దండకాన్ని కూడా చదువుతారు. ఆకు పూజలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఆకు పూజకు ఎంతో ప్రాధాన్యత ఉండటంతో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు అవుతారు. హనుమంతుడి జన్మదినోత్సవాన్ని హనుమజ్జయంతిగా జరుపుకుంటారు. హనుమంతుడు రాముని గొప్ప భక్తుడుగా, అచంచలమైన భక్తికి విస్తృతంగా ప్రసిద్ధి చెందాడు. హనుమంతుడు బలానికి ప్రత్యేకగా పూజించబడతాడు.

ఆంజనేయుడు కేసరి, అంజనలకు జన్మించిన ఒక వానరుడు. వాయుదేవుని దివ్య పుత్రుడుగా కూడా ప్రసిద్ధి చెందాడు. అంజన ఒక శాపం కారణంగా భూమిపై జన్మించిన అప్సర. ఒక కుమారుడికి జన్మనిచ్చిన తర్వాత ఆమె ఈ శాపం నుండి విముక్తి పొందింది. హనుమంతుడి జననం గురించి వరాహ పురాణం, బ్రహ్మాండ పురాణం, వాల్మీకి రచించిన రామాయణం ప్రకారం అనేక కథలు ఉన్నాయి. రామాయణం ప్రకారం హనుమంతుడు తండ్రి కేసరి. కర్ణాటక రాష్ట్రంలోని ప్రస్తుత విజయనగర జిల్లా హంపి సమీపంలోని కిష్కింద రాజ్యం దగ్గర ఉన్న సుమేరు అనే ప్రాంతానికి రాజు అయిన బృహస్పతి కుమారుడు. అంజన బిడ్డను కనడం కోసం శివుడిని 12 సంవత్సరాలు తీవ్రమైన ప్రార్థనలు చేసిందని రామాయణం పేర్కొంది. వారి భక్తికి సంతోషించిన శివుడు కోరుకున్న కుమారుడిని వారికి ప్రసాదించాడు. ఇది ఇలా ఉండగా ఏక్ నాథ్ రచించిన భావార్థ రామాయణం ప్రకారం అంజన రుద్రుడిని పూజిస్తున్నప్పుడు అయోధ్య రాజు దశరధుడు కూడా సంతానం నిమిత్తం గా ఋష్య శృంగ మహర్షి మార్గదర్శకత్వంలో పుత్ర కామేష్టి అనే క్రతువును నిర్వహించాడు. ఫలితంగా దశరధుడు తన ముగ్గురు భార్యలకు పాయసాన్ని పంచేందుకు తీసుకున్నాడు. పాయసాన్ని తీసుకున్న ముగ్గురు భార్యలైన కౌసల్య, సుమిత్ర, కైకేయి లకు రాముడు, లక్ష్మణ, భరత, శత్రఘ్నులు జన్మించారు. దైవ శాసనం ప్రకారం అంజన పూజలో నిమగ్నమైన తరుణంలో అడవిపై ఎగురుతున్న ఒక గద్ద పాయసంలోని ఒక భాగాన్ని లాక్కొని కింద పడేసింది. వాయువు కింద పడుతున్న పాయసాన్ని అంజన చేతుల్లోకి అందించగా ఆమె దాని స్వీకరించింది. ఫలితంగా ఆమెకు హనుమంతుడు జన్మించాడని ఏక్ నాథ్ రచించిన భావార్థ రామాయణంలో పేర్కొన్నారు. హనుమంతుడిని రక్షణ కల్పించే శక్తి ఉన్న దైవంగా పూజిస్తారు. ఆయన ఆశీర్వాదాలను కోరుకుంటారు. భక్తులు ఆంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి హనుమంతుని విగ్రహం నుండి తమ నుదుటికి కుంకుమ పెట్టుకుంటారు. పురాణం ప్రకారం సీత తన నుదుటికి సింధూరం పెట్టుకోవడం చూసిన హనుమంతుడు ఆ ఆచారం గురించి అడిగి తెలుసుకున్నాడు. అలా చేయడం తన భర్త రాముడికి దీర్ఘాయువు లభిస్తుందని సీత బదులిచ్చింది. ఈ క్రమంలో హనుమంతుడు తన శరీరం మొత్తానికి కుంకుమ పూసుకున్నాడు. మహా జ్ఞాన సంపన్నుడిగా, అద్భుత బలశాలి, వినయ శీలి, మహా భక్తుడు, కార్యసాధకుడిగా హనుమంతుడు పేరు సాధించాడు. పట్టుదల, బుద్ధి కుశలత, సూక్ష్మ గ్రహిత్యం కు ఆంజనేయుడు ప్రతీక. తన ప్రభువైన సుగ్రీవుని, తన దైవమైన శ్రీరాముని పట్ల ఆయన ప్రదర్శించిన వినయం అద్భుతం. లోకులందరికీ స్ఫూర్తిదాయకం హనుమంతుడు. కార్యాన్ని తలపెడితే ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కు తగ్గే ప్రసక్తే లేకుండా నెరవేర్చే దాకా విశ్రమించని లక్షణం హనుమంతుడిది. అంగద, జాంబవంతుడు వంటి వీరులకు దాటేందుకు వీలుకాని సముద్రాన్ని దాటి లంకను చేరి సీతమ్మ జాడ కనుగొని తమ శక్తిని శత్రువులకు తెలియజేసి తిరిగి ఆ విషయాన్ని శ్రీరామునికి నివేదించే వరకు హనుమంతుడు విశ్రమించలేదు. జిల్లా వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయాలను ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. తీవ్ర ఎండల నేపథ్యంలో విద్యుత్తు, నీటి సౌకర్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. పలుచోట్ల దాతలు ముందుకు వచ్చి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతల సహకారంతో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వేడుకలను భక్తులు కనుల విందుగా తిలకించి భగవంతుడి కృపకు పాత్రులు కానున్నారు.

# నలుగురు మావోయిస్టుల అరెస్టు..

# తెలంగాణలో కలకలం..

## గడువు ముగిసిన కదలికలు ఆగిపోలే..

## పట్టుబడ్డ వారిలో ఒక మహిళ నక్సలైట్‌తో పాటు మరో ముగ్గురు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** భారతదేశంలో సంవత్సరాల తరబడి 16రాష్ట్రాలలో 200పై చిలుకు జిల్లాలలో మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంస్థలు కేంద్ర ప్రభుత్వంతో పాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు జనదన్ సర్కార్ పేరుతో సమాంతర ప్రభుత్వాలను నడిపిన మావోయిస్టు పార్టీని ఎన్‌డిఏ ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలలో మావోయిస్టుల కార్యకలాపాలు దేశ అంతర్గత భద్రతకు ముప్పుగా వాటిల్లాయన్న తలంపుతో నిర్దిష్టమైన ప్రణాళికలతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో ఆపరేషన్ కగార్ 1, 2 పేరుతో మార్చి 31 2026 కల్ల టార్గెట్ చేసి ఆ సమయానికన్న ముందే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశించిన దానికన్న మంచిఫలితాలనే పొందాయి. ఇప్పటికి గత నెల రోజులుగా అనేక రాష్ట్రాలలో అటు భారత ప్రభుత్వం, ఇటు ఆయా రాష్ట్రాలు నక్సలైట్లను ఏరివేసామని, నక్సల్స్ రహిత దేశంగా మిగిలిపోయిందని చెప్పుకుంటూ అంత వేళ్ల మీద లెక్కపెట్టే కొంతమంది మిగిలిపోయారని తెలంగాణ రాష్ట్ర నేషనల్ ఇన్వెష్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) అధికారులు వెల్లడించిన విషయం విధితమే. గడువు ముగిసిన నాటి నుండి అటు చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణలాంటి రాష్ట్రాలలో అడపదడప అక్కడక్కడ మావోయిస్టుల లొంగుబాట్లు జరిగాయి. ఈ సంఘటనలకు భిన్నంగా తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా పెద్దమోల్ మండలం రుక్మాపూర్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున నలుగురు మావోయిస్టు నక్సలైట్లను మహారాష్ట్ర, తాండూర్ ప్రాంతానికి చెందిన పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి, ఒక మహిళతో పాటు మరో ముగ్గురు నక్సలైట్లను అదుపులోకి తీసుకున్నట్లు ప్రభాతవార్తకు సమాచారం..? పోలీసు అధికారుల కథనం మేరకు చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన నలుగురు మావోయిస్టులపై మహారాష్ట్ర ప్రాంతంలో వారిపై అధికంగా కేసులు ఉన్నాయని తెలిసింది. ఈ నలుగురు మావోయిస్టులు వికారాబాద్ ప్రాంతంలో రైల్వే పనులు చేస్తున్న కూలీలతో కలిసి గత 10రోజులుగా పెద్దమోల్ మండలం రుక్మాపూర్ ప్రాంతంలో రైల్వే పనులు చేసుకుంటూ అక్కడి కూలీలతో కలిసి, రైల్వే కోటర్స్‌లో తలదాచుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు. వీరి కదలికలపై పోలీస్ ఎన్ఐఏ వర్గాలకు పక్కా సమాచారం అందడంతో ఆదివారం సాయంత్రం మహారాష్ట్ర పోలీసులు పెద్దమోల్ మండలానికి వచ్చినట్లు తెలుస్తుంది. మహారాష్ట్ర పోలీసులు, ఇక్కడి తాండూర్ పోలీసు ఉన్నతాధికారులు యాబై మంది పోలీసు సిబ్బంది కలిసి తెల్లవారు 4గంటల ప్రాంతంలో రుక్మాపూర్ రైల్వే కోటర్స్‌ను చుట్టుముట్టి అందులో తలదాచుకున్న నలుగురు మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు వారి వద్ద ఆయుదాలు, ఇతర పార్టీ సామాగ్రి లభించినట్లు తెలుస్తుంది. పట్టుబడ్డ మావోయిస్టులను వాహనంలో మహారాష్ట్రకు తరలించినట్లు పోలీసువర్గాలు పేర్కొంటున్నాయి. పట్టుబడ్డ మావోయిస్టుల పేర్లను, వారి ఫోటోలను వెల్లడించేందుకు పోలీసు అధికారులు మీడియా ప్రతినిధులకు నిరాకరించారు. ఒక్కసారిగా మావోయిస్టులు అరెస్టు కావడంతో తెలంగాణ ప్రాంతంలో కలకలం రేగింది. రాష్ట్ర పోలీస్ యంత్రాంగం వెల్లడించిన ప్రకారంగా మావోయిస్టు కేంద్ర కమిటీ ఒక్కరిద్దరు నేతలు, మరికొందరు వేళ్ల మీద లెక్కబెట్టే వాళ్లు తప్ప మావోయిస్టుల శకం ముగిసిందని అధికారులు ఎప్పటికప్పుడు వెల్లడిస్తునే ఉన్నారు. అయినప్పటికి అటు చత్తీస్‌ఘడ్ దండకారణ్యం, తెలంగాణ బార్డర్ ములుగు కర్రగుట్టల ప్రాంతంలో ఇప్పటికి మావోయిస్టుల కదలికలపై పోలీసులు డేఘ కండ్లతో నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకుని చీమ చిట్టుక్కుమన్న చుట్టుముట్టడానికి అక్కడక్కడ సిద్దంగా ఉన్నట్లు తెలుస్తుంది. అక్కడి నుండి వికారాబాద్ జిల్లా రుక్మాపూర్ ప్రాంతానికి ఈ నలుగురు మావోయిస్టులు ఎందుకు వచ్చారన్న దానిపై జిల్లా పోలీస్ యంత్రాంగం క్షుణంగా ఆరాతీస్తున్నారు.

# లోడింగ్... లోడింగ్...

## చికెన్ వ్యర్థాల అక్రమ దందా

## చింతకుంట కేంద్రంగా రవాణా

## పైసలే పరమావది

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** చికెన్ వ్యర్థాలతో కొనసాగుతున్న అక్రమ దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతుండటంలో నగరంలో పేరొందిన మహామహులతో పాటు కొంతమంది అధికారులు, హస్తాలు కూడా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోపలే జరుగుతున్న నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న చికెన్ లోడింగ్ వ్యవహారం అధికారులు దృష్టికి రాలేదంటే ఏదో మతలబు జరిగిందనేది అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తం అవుతున్నాయి. అయితే కనుచూపు మేరలో జరుగుతున్న చికెన్ వ్యర్థాల తరలింపు వ్యవహారం కరీంనగర్ టూ ఆంధ్రా చేపల చెరువుల వరకు విస్తరించడంలో నాయకులు, అధికారులు వారివంతు పాత్ర సమర్థవంతంగా పోషిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తుంది. చికెన్ వ్యర్థాల అక్రమ దందాపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.....

### బరితెగింపు:

కార్పొరేషన్ పరిధిలో ఆటోల ద్వారా సేకరిస్తున్న చికెన్ వ్యర్థాలను మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న చింతకుంట ప్రాంతంలో లోడ్ చేస్తున్నట్టు తెలుస్తుంది. నగరంలోని పలు ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన వ్యర్థాలను ఒకేచోట గుమికూడబెట్టి, అక్కడి నుంచి భారీ వాహనాల్లో తరలిస్తున్నట్లు సమాచారం. చికెన్ వ్యర్థాల సేకరణ, నిల్వ, తరలింపుకు సంబంధించి అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అన్న విషయంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. అధికారుల పర్యవేక్షణ కూడా కొరవడిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా చికెన్ వ్యర్థాలను సేకరిస్తూ, అందిన కాడికి సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు లేకపోలేదు... అయితే కాంట్రాక్ట్ నిబంధనలకు విరుద్ధంగా లోడింగ్ జరుగుతున్నట్టు తెలుస్తుంది.

### చింతకుంట కేంద్రంగా దందా:

చింతకుంట ప్రాంతం ఈ అక్రమ వ్యవహారానికి ప్రధాన అడ్డాగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోజువారీగా భారీగా వ్యర్థాలు తరలింపబడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. లోడింగ్ సమయంలో వ్యర్థాల నుంచి వచ్చే దుర్వాసనతో పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు సమాచారం. ఆ ప్రాంతంలో పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది.

### ఆ చెరువుల దాకా వ్యాప్తి:

కరీంనగర్ నుంచి తరలిస్తున్న చికెన్ వ్యర్థాలు ఆంధ్ర ప్రాంతంలోని చేపల చెరువుల్లో పడేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చికెన్ వ్యర్థాలతో నీటి కాలుష్యానికి, చేపల నాణ్యతపై ప్రతికూల ప్రభావానికి దారితీసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే రాష్ట్ర సరిహద్దులు దాటిస్తూ చేస్తున్న దందాలో రాష్ట్రంలో పేరెన్నిక గన్నా ఒక ప్రముఖ నాయకుడి, అనధికార సోదరుడి హస్తం ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తుంది. ఈ విషయం సదరు నాయకుడి ఆదేశాల మేరకే జరుగుతుందా లేక ఆయన పేరు చెప్పుకొని ఈ అక్రమ దందాకు తెరలేపిన ఆ వ్యాపారి మాత్రమే చెప్పాలి మరి..

### వాళ్ళ పాత్రపై అనుమానాలు:

చికెన్ వ్యర్థాల దందా వెనుక కొందరు నాయకులు, కార్పొరేషన్ సిబ్బంది ఉన్నారన్న ఆరోపణలు లేకపోలేదు. అధికారులు స్పందించకపోవడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోందనే చెప్పుకోవచ్చు. చికెన్ వ్యర్థాల అక్రమ దందాపై ఎవరైనా మాట్లాడితే వారికి బెదిరింపులు వస్తున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా చికెన్ వ్యర్థాల సేకరణ, లోడింగ్, తరలింపుపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపితే, నిజ నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.



# కోరుట్ల వార్త

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

కథ లాపూర్ ప్రభాతవార్త,



దేశంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం కథలాపూర్ మండలంలో పర్యటించిన ఆయన తండ్రియాల గ్రామంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి శ్రీ, షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా మండలానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు రూ.90 లక్షల 10 వేల విలువైన కళ్యాణలక్ష్మి శ్రీ షాదీ ముబారక్ చెక్కులు, రూ.7 లక్షల 87 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో భరోసానిస్తున్నాయని ఆయన అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం ఒక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నుంచి విద్యా వారోత్సవాలు ప్రారంభమయ్యాయని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వెంటనే పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారుగతంలో ఉన్న కొన్ని నిబంధనలను సవరించి నిజమైన అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. కథలాపూర్ మండల పరిధిలో గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని లింక్ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేస్తున్నామని, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు.. ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్దూలూరు గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు.. ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయతి నాగరాజు, పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య, దూలూరి సర్పంచ్ రజియా బేగం అజీమ్. నాయకులు ధనుంజయ్. పులి హరిప్రసాద్ చారి. వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మైనర్ బాలికకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది

**ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**

కోరుట్ల, ప్రభాతవార్త :

మైనర్ బాలికకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మైనర్ బాలికకు న్యాయం చేయాలని, బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్ట్ చేసి పోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఘటనపై ఎలాంటి స్పందన లేకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు."రక్షకుడే భక్షకుడు అయ్యాడు" అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోక్సో చట్టం ప్రకారం 24 గంటల్లోనే అరెస్ట్ చేయాల్సి ఉండగా ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. సాధారణ వ్యక్తి అయితే వెంటనే అరెస్ట్ చేసే పోలీసులు, అధికార పార్టీకి చెందిన వారి విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుండి వెంటనే తొలగించాలని, బాలికకు పూర్తి రక్షణ కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు గాని ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమన్నారు.. బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ నాయకులు ఈ ఘటనపై స్పందించి ఆ చిన్నారికి న్యాయం జరిగేలా ముందుకు రావాలని కోరారు. మహిళల భద్రతపై పెద్ద పెద్ద మాటలు చెప్పే నాయకులు ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. బాలికకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోరుట్ల పట్టణ, మండల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కస్తూర్బా పాఠశాల లో వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రం లోని కస్తూర్బా పాఠశాల లో సోమవారం విద్యా వారోత్సవాలు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో అబాకాస్, కప్యూటర్ స్కిల్స్, డాన్స్, లాంటి వాటిల్లో పాల్గొనితమ ప్రతిభను మెరుగు పరుచుకోవాలన్నారు. ఇంటర్ ఫలితాల్లో మండల టాపర్ 492/500 ర్యాంకు సాధించి, ఎస్ఎస్సి ఫలితాల్లో 28 మంది విద్యార్థు లు 500 పైగా మార్కులు సాధించిన కేజీబీవీ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి ఆకుల లక్షి శ్రీ నర్సయ్య, గ్రామ సర్పంచ్ మకిలి దాసు, ప్రత్యేకాధికారిణి నిషాత్ షహెదా, ఎఫ్ఎఓ రమేష్ కుమార్, కోఆర్డినేటర్ సత్యనారాయణ పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాల వికాసానికి సమ్మర్ క్యాంప్

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ వెంకట్రావుపేట లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌ను గ్రామ సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ క్యాంప్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు సమ్మర్ క్యాంప్‌లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యాళ్ల మధుసూదన్ రెడ్డి , ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి , ఏపీసీ చైర్‌పర్సన్ పల్లి స్వప్న , ఉపాధ్యాయులు, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ టీచర్లు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

## దులూరు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన డీఆర్డీవో రఘు వరుణ్

కథలాపూర్ ప్రభాతవార్త.



మండలం లోని దులూరు ఐకేపీ కొనుగోలు కేంద్రం ను దీళిదీవీ సోమవారం సందర్శించి కొనుగోలు పరిశీలించారు, తేమ వచ్చిన కుప్పలు వెంటనే కొనుగోలు చేయాలని, తూకం వేసిన బాగ్స్ మిల్ కి తరలించి రైతు వివరాలు టాబ్ లో నమోదు చేయాలని, 24 గంటలలో రైతుకు డబ్బులు జమ అయ్యేలాగా చూడాలని నిర్వాహకులకు సూచించారు, అనంతరం పుస్తక నిర్వహణ, రైతు వివరాలు టాబ్ ఎంట్రీ ని తనిఖీ చేశారు, ఈ కార్యక్రమంలో మండల ఐకేపీ ఏ పి ఎం రాజయ్య,క్లస్టర్ సీసీ తిరుపతి, వివో ఏ స్వప్న, కమిటీ సభ్యులు పాలుకొన్నారు.

## ఉమారాణి పార్థివదేహానికి నివాళులు అర్పించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణానికి చెందిన రాచమడుగు శ్రీనివాస్ రావు మాతృమూర్తి ఉమారాణి సోమవారం మృతి చెందగా పట్టణం లోని మృతురాలి స్వగృహం లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు ఆమె పార్థివదేహానికి పూల మాల వేసి ఘననివాళులు అర్పించారు. కృష్ణారావు వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సతీష్ తదితరులున్నారు

## స్కూల్ కంప్లెక్స్ సమావేశం

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ భీమారం లో నిర్వహించిన స్కూల్ కంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాధికారి యాళ్ల మధుసూదన్ రెడ్డి విద్యా ప్రమాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. బేస్‌లైన్, మిడ్‌లైన్ పరీక్షల పురోగతి, బోధనా వ్యూహాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగంపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. రాబోయే 3వ తరగతి ఎఫ్ఎల్ఎస్ మాక్ టెస్ట్‌కు విద్యార్థులను సిద్ధం చేయాలని సూచిస్తూ, చదవడం, రాయడం, సంఖ్యాజ్ఞానం వంటి ప్రాథమిక నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని తెలిపారు. సమావేశంలో స్కూల్ కంప్లెక్స్ హెచ్ఎం వెంకటరమణ తో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కొండగట్టులో అంగరంగ వైభవంగా అంజన్న జయంతోత్సవాలు

**కొండగట్టు గిరి ప్రదక్షిణకు సౌకర్యాలు కల్పిస్తాం..., కొండగట్టు అంజన్నకు పట్టు వస్త్రాలు సమర్పించి శ్రీ స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

మల్యాల/ ప్రభాతవార్త

తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి, జయంతి రెండవ రోజు సోమవారం శ్రీ స్వామివారి సన్నిధికి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు, వివిధ ప్రాంతాల నుండి హనుమాన్ దీక్షలు చేపట్టిన భక్తులు మండుతున్న ఎండలను లెక్కచేయకుండా కాలినడకన కొండపైకి వచ్చి మాల విరమణ చేసుకుని శ్రీ స్వామివారిని దర్శించుకుంటున్నారు, వివిధ ప్రాంతాల నుండి దీక్షపరులు కాషాయం జెండాలను చేత పట్టుకుని జైశ్రీరామ్



జై హనుమాన్ నినాదాలతో హోరెత్తుతున్నారు, జయంతోత్సవాల సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివార్లకు పంచామృత అభిషేకాలు, మంత్రపుష్పం, సహస్రనామార్చన, సుందరకాండ, పారాయణం, స్థాపిత దేవతారాధన, హోమాలను వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు, ఈ సందర్భంగా మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, మంత్రి ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు, ఆలయ ఈవో అంజన రెడ్డి ఈ సందర్భంగా మంత్రిని స్వామివారి లడ్డు ప్రసాదం అందించి శేష వస్త్రంతో సన్మానించారు, అనంతరం మాట్లాడుతూ,కొండగట్టు లో నిర్వహిస్తున్న గిరి ప్రదక్షి ణకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నిధులు మంజూరి కోరతానని, సీఎంసహకారంతో గిరి ప్రదర్శన ప్రాంతాన్ని భక్తులకు అన్ని విధాల సౌకర్యాలతో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని అన్నారు, కాగా, పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు అసౌకర్యం కలగకుండా దేవాదాయ శాఖ, పోలీసు శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. భక్తులు సమన్వయం చేసుకొని ప్రశాంతంగా స్వామి వారి దర్శనం చేసుకోవాలని మంత్రి అడ్లూరి సూచించారు. అంతేకాకుండా,కొండగట్టు అంజన్న ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై, తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షి ంచినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాలను జిల్లా అధికారులు స్థానికంగా ఉండి భక్తులకు ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకొని అంజన్న జయంతి ని విజయవంతం చేయాలని ఆదేశించారు,

# విద్యార్థినుల భవిష్యత్తుకు మెరుగైన వసతులు కల్పిస్తాం

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 11, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులకు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కె హరిత అన్నారు. సోమవారం రెబ్బెన మండలంలోని గంగాపూర్ గ్రామంలో కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో విద్యా వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన అదనపు తరగతుల గదుల నిర్మాణానికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవాలక్ష్మి తో కలిసి కలెక్టర్ కె హరిత భూమి పూజ నిర్వహించారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ



ప్రధాన ధ్యేయమన్నారు. అందరికీ విద్యను అందించడమే ప్రధాన కర్తవ్యమని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీతి అయోగ్ ఆధ్వర్యములో కేంద్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలలో బాలికల కొరకు ప్రత్యేక టాయిలెట్ గదుల నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాలలో సరైన స్థలం లేనిచోట ప్రి ఫాబ్రిక్ టాయిలెట్ గదులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కస్తూరి గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థినిలకు వేసవి శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా క్రీడలు, డ్రాయింగ్ చిత్రలేఖనం వంటి వాటిపై శిక్షణ ద్వారా మేలుకువలు సాధించవచ్చన్నారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదివి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మండలంలోని తుంగేడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రి ఫాబ్రిక్ టాయిలెట్ గదిని ప్రారంభించారు. ఈ కార్యక్రములో సర్పం చులు పిఎసిఎస్ అధ్యక్షులు కర్నాథం సంజీవ్ తాసిల్దార్ సూర్యప్రకాష్, ఎంపీడీవో శంకరమ్మ, ఉపాధ్యక్షులు విద్యార్థులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి

**కలెక్టర్ కుమార్ దీపక్**

జైపూర్,మే 11,ప్రభాత వార్త

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.!!! సోమవారం జైపూర్ మండలంలోని టేకుమట్ల, రామారావుపేట లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు!!కేంద్రాలను మండల తహసిల్దార్ వనజా రెడ్డి తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరిచి, నాణ్యత ప్రమాణాలు!!పాటించేలా రైతులకు



అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టి సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. గతం కంటే కొనుగోలు ప్రక్రియ వేగంగా జరుగుతుందని, లారీలు, హమాలీ సమస్యపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే జిల్లాలో గుర్తించిన గోదాములకు తరలించి నిల్వ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 12 రైస్ మిల్లుల ద్వారా ధాన్యం ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. రామారావుపేట గ్రామంలోని చెరువు మత్తడి పరిశీలించిన అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ఇండ్ల గణన ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ ల ప్రకారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం మార్గదర్శకాలను పాటిస్తూ వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని, సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జనగణన ఆధారంగా రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విత్తన సంస్థ పంపిణీ చేసే సీడ్స్ రైతులు వినియోగించేలా ప్రోత్సహించాలి

**రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ అన్వేష్ రెడ్డి**

నిర్మల్, మే 11, ప్రభాతవార్త:



రాష్ట్ర విత్తన సంస్థ పంపిణీ చేసే సీడ్స్ రైతులు వినియోగించేలా రైతులను ప్రోత్సహించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ అన్వేష్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ అన్వేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తో కలిసి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మెన్ మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి, వారి ఉన్నతికి విత్తన సంస్థ పనిచేస్తుందని, డీలర్లు అందరూ ప్రభుత్వం తయారు చేసే విత్తనాలు రైతులు సాగు చేసుకునేలాగా ప్రచారం కల్పించాలన్నారు. విత్తనాభివృద్ధి సంస్థ పంపిణీ చేసే విత్తనాలు అన్ని నాణ్యతా పరంగా ఉత్తమమైనవి అని అన్నారు. ధర తక్కువ ఉండటంతో పాటుగా, దిగుబడి కూడా అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. అనుమతులు లేని ప్రైవేట్ విత్తనాల కంపెనీలు రైతులను ప్రలోభాలకు గురిచేస్తూ, నాసిరకం విత్తనాలు అమ్ముతున్నాయని వివరించారు. దీని ద్వారా రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. డీలర్లు ఎట్టిపరిస్థితుల్లో నకిలీ విత్తనాలు విత్తనాలు రైతులకు అమ్మరాదని హెచ్చరించారు. సహకార సంఘాలు, మహిళా సంఘాలు విత్తన సంస్థ యొక్క విత్తనాలు రైతులకు అందించాలని తెలిపారు. విత్తనాభివృద్ధి సంస్థ సీడ్స్ వల్ల రైతులకు లాభాలు: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా. విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసే విత్తనాలు వల్ల రైతులకు చాలా లాభాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సంస్థ తయారు చేసే విత్తనాలు అన్ని ఎన్నో నాణ్యతా పరీక్షల తర్వాత విపణిలోకి వస్తాయన్నారు. ఈ విత్తనాలు సాగు చేయడం ద్వారా రైతులు ఎక్కువ లాభాలు పొందగలుగుతారని చెప్పారు. అలాగే నకిలీ విత్తనాల నుంచి కూడా రైతులు నష్టపోకుండా ఉంటారని అన్నారు. విత్తన డీలర్లు అందరూ రైతులు ప్రభుత్వం సరఫరా చేసే విత్తనాలు వినియోగించేలా ప్రోత్సహించాలని తెలిపారు. నిర్మల్, ఆదిలాబాద్ వ్యవసాయ శాఖ అధికారులు అంజి ప్రసాద్, శ్రీధర్, డీఆర్డీఓ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, ఇతర అధికారులు, విత్తన డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గోదాముల నిర్మాణానికి గ్రామస్తుల అభ్యంతరం కలెక్టరేట్ లో వినతి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 479లో ఉన్న ప్రభుత్వ భూమిని పీఏసీఎస్ గోదాముల నిర్మాణానికి కేటాయించవద్దని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఫోన్ శెట్టి మహేష్,ఉప సర్పంచ్ మారిశెట్టి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు.కలెక్టర్ ప్రొసీడింగ్ నంబర్ ఇ1/180/2026 ప్రకారం 20 ఎకరాల భూమిని గోదాములకు కేటాయిస్తూ,తహశీల్దార్ జారీ చేసిన ఏ1 నోటిఫికేషన్‌పై గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.గతంలో పాఠశాల ఆవరణలో నిర్వహించిన గ్రామ సభలో,సదరు భూమిని ఎవరికీ కేటాయించకుండా కేవలం గ్రామ అవసరాలకు,పర్యావరణ పరిరక్షణకు మాత్రమే ఉంచాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశామని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.సర్వే నంబర్ 479లో ఉన్న భూమిలో ఇప్పటికే అధిక శాతం వివిధ ప్రభుత్వ అవసరాలకు కేటాయించారని వారు వివరించారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు 20 ఎకరాలు,అటవీ శాఖకు 90 ఎకరాలు,మైనింగ్‌కు 11 ఎకరాలతో పాటు పాఠశాల,ఐకెపి కేంద్రం, స్మశానవాటిక అవసరాలకు మరో 10 ఎకరాల వరకు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న గిడ్డంగుల వల్ల భారీ వాహనాల రాకపోకలు పెరిగి గ్రామంలో రోడ్లు ధ్వంసమవ్వడమే కాకుండా,విపరీతమైన దుమ్ము,ధూళితో ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వేగంగా వెళ్లే వాహనాల ధాటికి మూగజీవాలు కూడా మృతి చెందుతున్నాయని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.మిగిలిన భూమిని కూడా కేటాయిస్తే ఉపాధి హామీ పనులు చేసుకునేందుకు స్థలం ఉండదని,భవిష్యత్తులో లక్ష్య పురుగుల బెడద తలెత్తే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామ సభ తీర్మానాన్ని,పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని మిగిలిన భూమిని గోదాములకు కేటాయించకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు విన్నవించారు.ఈ కార్యక్రమంలో జాబితాపూర్ గ్రామ ప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో ప్రజలకు న్యాయం

మెటుపల్లి డివిజన్ ప్రజావాణి కార్యక్రమం ఆకస్మిక తనిఖీ.

జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా చూడటానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మెటుపల్లి డివిజన్ కేంద్రం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించి.. ప్రజల నుండి అందుతున్న వినతులు, ఫిర్యాదుల స్వీకరణ విధానాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ..ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యం తో గత వారం నుండి డివిజన స్థాయిలో ప్రజా వాణి కార్యక్రమాలు ప్రారంభించిడం జరిగిందని, ఈనేపథ్యంలో ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సానుభూతితో విని,శాఖల వారీగా సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు న్యాయం చేకూరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈకార్య క్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు,తహసీల్దార్ నీత, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం టిజేయస్ లక్ష్యం

నియోజక ఇంచార్జి మోహన్ రెడ్డి.



**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం కోసమే తెలంగాణ జన సమితి ఆవిర్భవించిందని టిజేయస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు,కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి అన్నారు.హైదరాబాద్ లో టిజేయస్ పార్టీ 4వ ప్లీనరి సందర్భంగా మెట్ పల్లి పట్టణంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధి కోసం ప్రొఫెసర్ కోదండరాం ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు అని, కలల సాకారంలో వాటి అమలు కోసమే 4వ పార్టీ ప్లీనరి నిర్వహిస్తున్నాం అని, రేపటి ప్లీనరి విజయవంతం కోసం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు పసునూరి శ్రీనివాస్,విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి జిల్లపెల్లి దిలీప్, టిజేయాస్ యువజన విభాగం నియోజకవర్గ ఇంచార్జి వన్నెల శశి, పింజరి రజని కాంత్, విద్యార్థి విభాగం నియోజకవర్గం ఇంచార్జి రాంపల్లి శ్యామ్,మైలారం లక్ష్మణ్,రామగిరి శేఖర్, దగ్గుల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పోస్టర్ ఆవిష్కరణ

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవ వేడుకలలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పోస్టర్,కరపత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య నేతృత్వంలో కళాశాల సిబ్బంది ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యా వారోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా ఐ ఏ ఎస్, కళాశాల విద్యా కమిషనర్ అల్లూరాజు దేవసేన ఐ ఏ ఎస్‌లతో పాటు సీ సీ ఈ సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ బాల భాస్కర్‌ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. కళాశాలలో ఏడు రోజుల పాటు విద్యా వారోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, విజయవంతం చేయడమే కళాశాల సిబ్బంది లక్ష్యమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ బిల్ల రాజేందర్, దోస్త్ కో ఆర్డినేటర్ ఏ.మనోజ్ కుమార్, లెక్చరర్లు అంజయ్య, శ్రీకాంత్ లతో పాటు బోధనేతర సిబ్బంది లక్ష్మీ నారాయణ, బాబు, శ్రీనివాస్, లింగం, లక్ష్మీ పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో జనగణన2027 అవగాహన ర్యాలీ



**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:** మెట్‌పల్లి మున్సిపాలిటీలో జనగణన2027 కార్యక్రమంలో భాగంగా ఫేజ్1 హౌస్ లిస్టింగ్ హౌసింగ్ సెన్సస్ ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జనగణన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులను ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లుగా నియమించినట్లు తెలిపారు. వారికి కేటాయించిన ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ వివరాలు సేకరిస్తారని పేర్కొన్నారు. జనగణన సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు సరైన సమాచారాన్ని అందించి సహకరించాలని ఆయన కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే జనగణన విజయవంతమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ కనకతార, జనగణన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలం యామాపూర్ గ్రామంలో ఆదివారం షార్ట్ సర్క్యూట్ కారణంగా గుడిసె పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో గుడిసెలో ఉన్న సామగ్రి మొత్తం దగ్ధమై కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ ఘటనను సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, పిల్లలకు బట్టలు అందజేశారు. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని, ఇందుకు అమ్మా చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించాలని పుల్ల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో యామాపూర్ సర్పంచ్ కనక నాగేష్, మాజీ సర్పంచ్ తలారి ఆనంద్, కాస ప్రశాంత్, విగ్నేష్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

# ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలలు ప్రారంభం



**మల్లాపూర్,ప్రభాతవార్త:** మండలం లోని మొగిలిపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనం గా నిర్మించిన మూత్ర శాలలను సర్పంచ్ గోల్కొండ కళారమేష్ సోమవారం ప్రారం భించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు, నాయకులు కళా రమేష్, అంతడుపుల నరసయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు జలపతి రెడ్డి, మాజీ సర్పంచ్ ముద్దం రాజేందర్ రెడ్డి,నల్ల రాజన్న, లక్ష్పతి రెడ్డి,పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల ఫోరమ్ ప్రారంభం

విద్యుత్ శాఖ డీఈ మధుసూధన్.

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** పట్టణంలోని ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయ ఆవరణలో ఈనెల 13న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ప్రారంభించడం జరుగుతుందని మెటుపల్లి విద్యుత్ శాఖ డివిజన్ ఇంజనీర్ జి.మధుసూధన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మెటుపల్లి సబ్ డివిజన్ పరిధిలోని మెటుపల్లి టౌన్ 1,టౌన్ 2,మెటుపల్లి రూరల్ సెక్షన్ ల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం వినియోగదారుల ఫోరమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,తమ విద్యుత్ సమస్యలు పరిష్కరించు కోవాలని డి.ఈ మధు సూధన్ తెలిపారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల నరేష్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తూ, ప్రతిష్టాత్మక దళిత రత్న పురస్కారానికి ఎంపికైన మెట్‌పల్లి 3వ వార్డు కౌన్సిలర్, అడ్వకేట్, రాజ్యాంగ రక్షక దళ్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల నరేష్ ను సోమవారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఘనంగా సన్మానించారు. బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ2026 ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుతో నరేష్ ఈ అవార్డును అందుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఆయన సేవలను అభినందిస్తూ జువ్వాడి నర్సింగరావు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలవడమే కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారంలో నరేష్ చూపుతున్న చొరవ అభినందనీయమని ఇలాంటి పురస్కారాలు సామాజిక కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని, నరేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బత్తుల నరేష్ మాట్లాడుతూ తనను అభినందించిన జువ్వాడి నర్సింగరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం తనపై బాధ్యతను మరింత పెంచిందని, నిరంతరం ప్రజాసేవలో ఉంటానని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బత్తుల నరేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యా వారోత్సవాలతో విద్యా వికాసం

### ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన
### - ప్రగతి ప్రణాళిక లో భాగంగా
### విద్యా వారోత్సవాల ప్రారంభం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జగిత్యాలలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 11 నుండి 17 వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాలు కార్యక్రమాలను కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ కె. రామకృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యా వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక, కళాశాల ప్రవేశాల కోసం సమాచార బ్రోచర్లు, ఫ్లెక్సీలను అధ్యాపక బృందం ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా



కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ల పెంపొందించడం, విద్యార్థుల్లో ఉన్నత విద్యపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల బలోపేతం, సమాజంలో విద్యా చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యులు తెలిపారు. వారం రోజుల కార్యాచరణలో భాగంగా రేపు పీజీ ప్రవేశ కోచింగ్ ప్రారంభోత్సవం, యోగా - ధ్యాన శిబిరాలు, విద్యార్థుల నమోదు పెంపు కార్యక్రమాలు, మెగా పేరెంట్ - టీచర్ సమావేశాలు, రక్తదాన శిబిరాలు, గ్రంథాలయ దినోత్సవం, పుస్తక ప్రదర్శనలు, పూర్వ విద్యార్థుల సమావేశాలు, కళాశాల మౌలిక సదుపాయాల సందర్శన, కృత్రిమ మేధస్సుపై సదస్సులు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులు - క్రీడాకారుల సన్మానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 13న నియోజకవర్గ స్థాయిలో విద్యార్థుల నమోదు, విద్యలోకి యువతను తీసుకురావడంపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. మే 16న జిల్లా స్థాయిలో జేఎన్టీయూ, పీయూ, ఎస్‌యూ, కేయూ విశ్వవిద్యాలయాల్లో ఏఐ కాన్‌క్లేవ్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్‌గా జి. చంద్రయ్య వ్యవహరించగా కార్యక్రమాల అమలులో ప్రొఫెసర్ టి. ప్రమోద్ కుమార్, ప్రొఫెసర్ వాసాల వరప్రసాద్, ఎన్. వాసవి, జి. శ్రీలత, డి. సుజాత, ఎన్. సంగీత రాణి, మల్లికార్జున్, జి. నీరజ, వి. జమున, కె. రామచంద్రం, శ్రీ సత్యం, సునీత, జ్యోత్స్న తదితర అధ్యాపకులు వివిధ బాధ్యతలు నిర్వహించనున్నారు.

# జగిత్యాల వార్త

## జగిత్యాల ప్రజావాణిలో 'డబుల్' బాధితుల గర్జన
### నీటి సప్లై మెన్ 'అయూబ్ ఖాన్'
### వసూళ్ల దందాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**జగిత్యాల టౌన్ ప్రభాతవార్త**



జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం నేడు బాధితుల ఆవేదనకు వేదికైంది. జగిత్యాల అర్బన్ కాలనీలోని డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నివాసితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, కాలనీలో జరుగుతున్న నీటి దోపిడీపై జిల్లా కలెక్టర్‌కు రాతపూర్వక ఫిర్యాదు సమర్పించారు. ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ, కాలనీలో నీటి సరఫరా చేసే సప్లై మెన్ అయూబ్ ఖాన్ ఒక మాఫియాలా వ్యవహరిస్తున్నాడని, నీళ్లు వదలాలంటే బహిరంగంగా లంచాలు డిమాండ్ చేస్తున్నాడని బాధితులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నల్లా రిపేరు పేరుతో ఒక్కో ఇంటి నుండి ఏకంగా ..3,500 వసూలు చేస్తున్నాడని, డబ్బులు ఇస్తేనే నీళ్లు వదులుతూ, లేని పక్షంలో కక్ష గట్టి నీటి సరఫరా నిలిపివేస్తూ పేదలను నరకయాతన పెడుతున్నాడని వారు వాపోయారు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రజలను పీడిస్తున్న సదరు వ్యక్తిని వెంటనే విధుల్లోంచి తొలగించి, అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇదే సమయంలో మున్సిపాలిటీ అధికారుల నిరక్ష ్యంపై కూడా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీలు నిండిపోయి మురుగు నీరు రోడ్లపై పారుతున్నా, దుర్వాసనతో కాలనీ నివాసితులు రోగాల బారిన పడుతున్నా అధికారులు కనీసం అటువైపు చూడటం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజావాణి సాక్షి గా అధికారుల మౌనాన్ని ప్రశ్నించిన కాలనీ వాసులు, తమ సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే కలెక్టరేట్ ముట్టడికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా యంత్రాంగం అవినీతి సప్లై మెన్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో, మురుగు కూపంలా మారిన కాలనీని ఎప్పుడు బాగు చేస్తుందో వేచి చూడాలి.

## హౌస్ నెంబర్లను పరిశీలించిన జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జనగణనలో బాగంగా హౌసింగ్ బోర్డులో ఎన్యూమరేటర్లు వేసిన హౌస్ నెంబర్లను జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు పరిశీలించారు. అనంతరం జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు పలు సూచనలు చేశారు. వారి వెంట డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, జిల్లా గణన ఇంచార్జి శ్రీకాంత్, మాస్టర్ ట్రైనర్ ఆడేపు రాజశేఖర్, ఫీల్డ్ ట్రైనర్ మచ్చ రాజశేఖర్, సూపర్వైజర్ మలహల్ రావు, ఎన్యూమరేటర్లు జీవన్ రెడ్డి, చిలుక రవి తదితరులు ఉన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పలు ఫిర్యాదులను పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, విచారణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష ్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు.



## విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి
### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో, పీఎంశ్రీ జెడ్పీహెచ్‌ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు, ఉన్నత వర్గాలకు మాత్రమే అందుబాటులో ఉండే సమ్మర్ క్యాంప్ లు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించడం వల్ల బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని అన్నారు. విద్యార్థులు అందరూ సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపులో ఏర్పాటు చేసిన అబాకస్, బాక్సింగ్, కాలిగ్రఫీ, ఆటలు, డాన్స్ తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ, ఎండాకాలం విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా సమ్మర్ క్యాంపు ఉపయోగపడుతుందని అన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో పర్యావరణంపై విద్యార్థులకు కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారి చంద్రకళ, మున్సిపల్ కమిషనర్, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, వార్డు కౌన్సిలర్ ప్రశాంత్ రావు, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఆనందరావు, తపస్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి
### సీనియర్ సిటిజెన్స్, విద్యార్థి, మహిళా సంఘాలు

**జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:**

గిత్యాల పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం నుంచి గంజ్ కు వెళ్లే రోడ్డులో కాలేజీ, పాఠశాల లు, వైద్య శాలలు ఉన్నాయని, స్పీడ్ బ్రేకర్లు లేక పోవడం తో వృద్ధులు, విద్యార్థులు, వైద్యం కోసం వచ్చే ప్రజలు తరుచుగా వాహనాల వలన ప్రమాదా లకు గురవుతున్నారని, వెంటనే ఈ రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు వేయాలని కోరుతూ ప్రజావాణి లో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ కు సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్, వి ద్యార్థి, మహిళా సంఘాల ప్రతినిధులు విన్నవిస్తూ వినతి పత్రాలు సమర్పించారు. ఈ రోడ్డులో గోదావరి వ్యాలి వద్ద, హంసిక కంటి ఆస్పత్రి వద్ద, అభిషేక్ దంత వైద్య శాల వద్ద, ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజీ వద్ద, గౌతమ్ మోడల్ స్కూల్ వద్ద, జియో మార్ట్ సూపర్ మార్కెట్ వద్ద, ఆశ్రీత సూపర్ మార్కెట్ వద్ద, గంజ్ కూడలి వద్ద, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అ వినతి పత్రాల్లో కోరారు. ఈ కార్యక్రమం లో న్యాయ వాది సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు ఎం. డి. యాకూబ్, రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత్ రెడ్డి, బీసీ మహిళా సంఘాల జిల్లా అధ్యక్షురాలు గంగము జలజ, విద్యార్థుల జె ఏ సి అధ్యక్షులు డి. భూమా చారి, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికలకు న్యాయం చెయ్యాలి

## పొన్నం అనిల్ కుమార్

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ మహాశక్తి ఆలయంలోని అమ్మవార్ల సాక్షి గా మైనర్ బాలికకు,తన కొడుక్కి ఎలాంటి సంబంధం లేదని ప్రమాణం చేయగలవా అంటూ ఓ ప్రజాప్రతినిధినీ ఉద్దేశించిజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ అన్నారు.సోమవారం కరీంనగర్ జిల్లా



కేంద్రంలోనీ తెలంగాణ చౌక్ లో పొక్సో కేసులో వెంటనే భగీరత్ ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ బారాసా శ్రేణులతో కలసి ఆయన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ ప్రజాప్రతినిధికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి మైనర్ బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ మైనర్ బాలిక విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి,ఆ ప్రజాప్రతినిధికి సహాయం చేస్తున్నట్లు అనిపిస్తుందనీ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు.ఆ ప్రజాప్రతినిధి వెంటనేరాజీనామా చేసి,నిజాయితీ నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.అదేవిధంగా భగీరత్ ను వెంటనే పొక్సో కేసులో అరెస్ట్ చేయాలనీ,మైనర్ బాలికకు న్యాయం జరిగేంతవరకు బారసా పార్టీ పోరాడుతుందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మీర్ షౌకత్ అలీ , నారదాసు వసంత రావు , బొంకూరి మోహన్ , అన్వేష్ , రవి నాయక్ , సైఫ్ , నయీం , సతీష్ , దినేష్ , రవి గౌడ్,గోడిషాల పావని గౌడ్, బత్తిని కీర్తి లతా గౌడ్ , రుద్ర రాధ , అజంతా , హిమబిందు, శ్రీలత , రాజమణి , రేణుక , అరుణ, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన ఫార్మసీ కళాశాలలో జంతుశాల ప్రారంభం

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ మానేరు డ్యామ్ దగ్గర ఉన్న శాతవాహన ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ వారోత్సవాల సందర్భంగా "యానిమల్ హౌస్"(జంతుశాల)ను సోమవారం ప్రారంభించినట్లు ఒక ప్రకటనలో వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ పేర్కొన్నారు.ఈ జంతు ప్రయోగశాల, జంతువులకు ఆశ్రయం కల్పించి వాటిని సంరక్షి ంచడానికి, ప్రీ క్లినికల్ రీసెర్చ్ చేయడానికి, విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు.బి ఫార్మసీ,ఎంఫార్మసీలలో కొత్త ఆవిష్కరణలను చేయడానికి కొత్త పరిశోధనలను చేసి అంతర్జాతీయ స్థాయిలో సదస్సులలో పాల్గొనడానికి అధ్యాపకులకు ప్రయోగశాఉపయోగపడుతుందని తెలియజేశారు. విద్యార్థులకు ఔషధ నిర్వహణ జీవ సంబంధమైన యంత్రాంగాల విషయాలను నేర్చుకోవడానికి వీలు కల్పిస్తుందని వివరించారు.ఈ జంతుశాలతో ఫార్మసీ పరిశోధనలలో మరింత ముందుకు వెళ్లడానికి ఆస్కారం ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీశైలం,సీడీసీ డీన్ డా. జాఫర్,డా. శ్రీవాణి, డా. నజీముద్దీన్ మున్వర్, అధ్యాపకులు డా. క్రాంతి, డా. అనిల్ డా.భాగ్యలక్ష్మి ృ, డాక్టర్ శ్రీవిద్య, డా. అశ్విని, డా. అర్చన, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు...




# హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయండి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా మే 12న (నేడు) మంగళవారం సాయంత్రం 4 గంటలకు వైశ్య భవన్ నుండి నిర్వహించనున్న "హిందూ ఏక్తా యాత్ర"ను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం హిందూ ఏక్తా యాత్ర ఏర్పాట్లను బిజెపి జిల్లా అధ్యక్షుడు, మేయర్,కార్పొరేటర్లు , రాష్ట్ర, జిల్లా ముఖ్య నేతలు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకరీంనగర్లో ప్రతి ఏటా హనుమాన్ జయంతి సందర్భంగా హిందువుల సంఘటత శక్తిని చాటేందుకు , లక్షలాదిమందితో జరిగే ఈ యాత్రకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో గుర్తింపు వచ్చిందని తెలిపారు. కరీంనగర్ లో జరిగే భారీ ఆధ్యాత్మిక కార్యక్రమంగా హిందూ ఎక్తాయాత్ర కు ఖ్యాతి ,గుర్తింపు లభించిందన్నారు. గత 12 ఏళ్లుగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం కరీంనగర్ నగరాన్ని కాషాయమంగా మార్చుతూ , ప్రతి ఏటా ఎంతో ఘనంగా , వైభవంగా బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్నారని తెలిపారు. వైశ్య భవన్ నుండి ప్రారంభమై కరీంనగర్లోని ప్రధాన కూడళ్ల మీదుగా కొనసాగే ఈ యాత్ర అశేష హిందూ బంధువుల, వివిధ హిందూ సంఘాల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగుతుందన్నారు.హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయడానికి బిజెపి శ్రేణులు ఇంటింటికి గడపగడపకు వెళ్లి యువత, మహిళలు, భక్తులు, హిందూ బంధువులను స్వయంగా ఆహ్వానిస్తున్నారని తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ, సనాతన సంస్కృతి కాపాడటం, హిందూ సమాజ ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పేలా,దేశభక్తి, ధార్మిక చైతన్యం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఈ యాత్ర నిలవబోతుందన్నారు.హిందూ సమాజం యాత్ర కోసం తరలిరావాలని , ఈ యాత్ర రాజకీయాలకు అతీతంగా కొనసాగుతుం దన్నారు. ప్రతి హిందూ కుటుంబం భాగస్వాములు కావాలని, హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఐక్యతా సందేశాన్ని చాటిచెప్పాలని వారు ఈ సందర్భంగా కోరారు.

# రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం కరీంనగర్ ప్రజావాణిలో కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీపీఎస్ విధానం కారణంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో జాప్యం ఏర్పడుతోందని తెలిపారు. కొనుగోళ్లలో ఆలస్యం, అనవసర కట్టింగ్‌లు లేకుండా రైతుల పక్షాన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని అధికారులకు సూచించారు.రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ నినాదం అన్నారు.రైతులకు అన్ని విధాలా అండగా ఉంటాము అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అదనపు తూకం పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా, రైస్ మిల్లర్లు ఎలాంటి ఆటంకాలు కల్పించకుండా చూడాలన్నారు.రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు స్టోరేజ్ కేంద్రాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు ట్రాక్టర్ల, లారీలకొరత లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కోరారు.అకాల వర్షాల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యమిస్తుందని, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వేల కోట్ల రూపాయలను రైతు సంక్షేమానికి ఖర్చు చేస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని కోరారు. అనవసర కటింగ్ పేరుతో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారుల సమన్వయంతో దాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపడుతున్నామని వివరించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు.అన్ని మండలాల్లో ఎంపీడీవోలు తాసిల్దారులు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలును పర్యవేక్షి స్తున్నారని, కొనుగోలు వేగవంతం చేస్తున్నారని పేర్కొన్నారు.అకాల వర్షం కురిస్తే ధాన్యం తడవకుండా వెంట వెంటనే మిల్లులకు స్టోరేజ్ కేంద్రాలకు తరలిస్తున్నామని పేర్కొన్నారు. అదనపు తూకం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని, రైతులకు నష్టం జరగకుండా చూస్తామని తెలిపారు.లారీలు, ట్రాక్టర్ల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు..



# కరీంనగర్ వార్త

# గజ్జెల మురళికి అవార్డు

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

కరీంనగర్ పట్టణం చిందు కులానికి చెందిన గజ్జెల మురళికి దళితరత్న



అవార్డు దక్కిందనీ ఆయన ఒక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు...హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్, 57 ఎంబీఎస్సి కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం చేతులమీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు తెలియజేశారు.గతకొన్ని సంవత్సరాలుగా చిందుకులానికి, ఎస్సీ ఉపకులాల హక్కులకోసం కృషి చేస్తున్నందుకు గుర్తింపుగా ఈ అవార్డు రావడం తనపై మరింత భాధ్యత పెరిగిందని తెలియజేశారు.

# ప్రజావాణికి 185 దరఖాస్తులు

## అర్జీలు స్వీకరించిన కలెక్టర్

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి,పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా



అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 129 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్లో పరిధిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది.మొత్తం 185 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి,ఆర్డీఓ మహేశ్వర్,జెడ్పి సీఈవో శ్రీనివాస్,డిఆర్డిఓ శ్రీధర్,ఏవో సుధాకర్,అధికారులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ముగిసిన సుందరకాండ ప్రవచన జ్ఞానయజ్ఞం

*కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:*

సుందరకాండ ఒక గొప్ప రచన అని ప్రతి ఒక్కరూ ఏకాగ్రతతో, శ్రద్ధతో పఠించాలని,శ్రీరాముని గుణాలను అలవర్చుకోవాలని,విజయం వైపు పయనించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఆయన పరివారంతో, ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఎల్.రాజ భాస్కర్ రెడ్డితో కలిసి కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో గత ఐదు రోజులుగా వేడుకగా నిర్వహిస్తున్నటువంటి సుందరకాండ ప్రవచన జ్ఞాన యజ్ఞం ముగింపు సందర్భంగా వారు మాట్లాడారు. రామాయణం మహా అద్భుతమైన కావ్యమని, రామాయణ ంలోని విషయాలను సమాజంలో అమలుపరచినట్లయితే ప్రతి రంగంలోనూ విజయాలను నమోదు చేయగలుగుతామని తెలిపారు.నారద మహర్షి వాల్మీకి మహర్షిని ఏ కావ్యం చాలా విశిష్టమైనది అని అడిగితే సుందరకాండ అని బదులు బదులిచ్చారని వారు చెప్పారు.



## కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి.....

### మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలని మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) డిమాండ్ చేశారు.జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు మైనర్ బాలిక పై అఘాయిత్యానికి పాల్పడిన సందర్భంగా నమోదైన ఫోక్సో కేసులో రాష్ట్ర ముఖ్యమంత్రి తో కుమ్మక్కైన బండి సంజయ్ ఎన్నో విషయాలలో నీతులు మాట్లాడిన బండి సంజయ్ తన కొడుకును కాపాడే విషయంలో మైనర్ బాలికకు అన్యాయం చేస్తూ మహిళ సమాజాన్ని కించపరుస్తూ కేంద్ర సహాయ మంత్రి స్థానంలో ఉండి సమాజానికి ఏం సూచన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బండి సంజయ్ వెంటనే రాజీనామా చేసి తన కొడుకును ఫోక్సో కేసులో నిందితులకు ఏ శిక్ష పడుతుందో ఆ శిక్ష పడేలా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ కోలుగురి సురేష్, పొనగంటి రాము, చింతల శ్రీనివాస్, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్,మంద రాజేష్, పోల్సనీ వేణుగోపాల్ రావు,భిక్షపతి, శివశంకర్,శివ నాయకులు శ్రీనివాస్,రాము,సందీప్,నద్దీ తదితరులు పాల్గొన్నారు.



## టేకుర్తి మోడల్ స్కూల్ లో కిచెన్ షెడ్ ఏర్పాటు..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజ పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ విద్యాశాఖ మే 11 నుండి మే 17 వరకు విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నది. అందులో భాగంగా మొదటి రోజు ఇల్లందకుంట మండలం, టేకుర్తి మోడల్ స్కూల్లో విద్యాశాఖ, సర్వ శిక్ష అభియాన్ గ్రాంట్స్ తో నిర్మించబడినటువంటి కిచెన్ షెడ్డును గ్రామ సర్పంచ్ తోడేటి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి టేకుర్తి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డి. అయిలయ్య సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యా వారోత్సవాల్లో భాగంగా వారం రోజులు విద్యా సంబంధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మొదటి రోజు, నిర్మించబడినటువంటి కిచెన్ షెడ్డును ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీచర్, తిరుపతిరెడ్డి ,టేకుర్తి ఉపసర్పంచ్ ప్రవీణ్, గ్రామ సెక్రటరీ సురేష్, టేకుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు , జైపాల్ రెడ్డి,ప్రసాద్, నూనె రమేష్, సంధ్యారాణి, తల్లిదండ్రులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు గూడూరులో అవగాహన సదస్సు

### తక్కువ ఖర్చు, ఎక్కువ దిగుబడి దిశగా రైతులకు దిశానిర్దేశం

కమలాపూర్: ప్రభాతవార్త.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కమలాపూర్ మండలం గూడూరు గ్రామ రైతు వేదికలో సోమవారం రైతుల కోసం అవగాహన సదస్సు జరిగింది. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ రైతులు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. మట్టి పరీక్ష ఆధారంగా ఎరువులు వాడాలని, పంట మార్పిడి పాటించడం, సేంద్రీయ వ్యవసాయం చేయడం వల్ల నేల సారం పెరిగి దిగుబడి, ఆదాయం పెరుగుతాయని తెలిపారు. మార్కెట్లో గిరాకీ ఉన్న పంటలు పండించాలని, నీటిని ఆదా చేసి భావితరాలకు అందించాలని కోరారు. పశువైద్య శాస్త్రవేత్త డాక్టర్ పావని మాట్లాడుతూ పశువుల పెంపకం రైతులకు అదనపు ఆదాయ మార్గమని అన్నారు. పశువులకు సమతుల్య మేత, పరిశుభ్రమైన షెడ్లు, సకాలంలో టీకాలు వేయడం వల్ల వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని సూచించారు. పశువుల పేడను సేంద్రీయ ఎరువుగా వాడితే పంటకు మేలు, రైతుకు లాభం అని వివరించారు. వ్యవసాయం, పశుపోషణ రెండింటినీ కలిపి చేసుకుంటే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. ఇట్టి కార్యక్రమంలో ఏఈఓ ప్రశాంత్, సర్పంచ్ వనజ కళాధర్, ఉప సర్పంచ్ మమత నాగరాజు, ఆయిల్ పెడ్ అధికారులు శంకర్, ప్రభావతి, రైతులు పాల్గొన్నారు.



## నాలుగేళ్లుగా అసంపూర్తిగా మాదన్నపేట పంచాయతీ భవనం

### కిరాయి భవనంలో కొనసాగుతున్న పాలన కలెక్టర్‌కు వినతి

కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామపంచాయతీకి కొత్త భవనం మొదలై నాలుగేళ్లు గడిచినా ఇంకా పూర్తి కాకపోవడంతో గ్రామ పాలకవర్గం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సమస్య పరిష్కారం కోసం సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.నాలుగేళ్ల క్రితం మంజూరైన పంచాయతీ భవన నిర్మాణ పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో భవనం అసంపూర్తిగా మిగిలిపోయిందని వాపోతున్నారు. దీంతో గ్రామ పాలన కిరాయి భవనంలోనే కొనసాగుతోంది. కేవలం ఒకే ఒక్క గదిలో, కనీస వసతులు లేకుండా పాలన సాగిస్తుండటంతో ప్రజలు, సర్పంచ్, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు కిరాయి ఇచ్చిన యజమాని కూడా వెంటనే ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారని గ్రామ పాలకవర్గం తెలిపింది. "కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? అధికారుల అలసత్వమా? దీనికి బాధ్యులు ఎవరు? ఇంకా ఎన్ని రోజులు ఈ దుస్థితి కొనసాగుతుంది?" అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే స్పందించి అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనాన్ని పూర్తి చేయించకపోతే, పందిరి కింద పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేసి నిరసన తెలపక తప్పదని గ్రామ పాలకవర్గం హెచ్చరించింది.



## బడి ఈడు పిల్లలు తప్పకుండా పాఠశాలకు వెళ్లాలి.....

### మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

బడి ఈడు పిల్లలు తప్పకుండా పాఠశాలకు వెళ్లాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు.జమ్మికుంట పట్టణంలో సోమవారం నిర్వహించిన విద్య వారోత్సవాలు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో బడి ఈడు పిల్లలు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్ళాలని అందరూ తప్పకుండా విద్యను అభ్యసించాలని అందుకు తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక 29వ వార్డు కౌన్సిలర్ మాచెర్ల రాజు, ఎంఈఓ హేమలత, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ..అయ్యప్ప టింబర్ డిపో ప్రారంభం... అదేవిధంగా జమ్మికుంట పట్టణ పరిధిలో చంద్రగిరి విజయలక్ష్మి శ్రీనివాస్ ల అయ్యప్ప టింబర్ డిపోను మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు చందా రాజు, చింతల శ్రీనివాస్, కొలుగురి సురేష్, కుతాడి తిరుపతి,ప్రతాప్ రెడ్డి,శ్రీనివాస్, మంద రాజేష్ దిద్ది రాము తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## హుజూరాబాద్ లో త్వరలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు..

### కాంగ్రెస్ నేత ప్రణవ్..

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త :

హుజూరాబాద్ ప్రధాన ఆసుపత్రిలో త్వరలో ట్రామా కేర్ సెంటర్ ప్రత్యేక విభాగం ఏర్పడబోతుందని సోమవారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ట్రామా సెంటర్ రహదారి వెంబడి ప్రమాదాలు జరిగినప్పుడు త్వరితగతిన స్పందించి క్షతగాత్రులను తక్షణ చికిత్స అందించడానికి ఉపయోగ పడుతుందని, వరంగల్, కరీంనగర్ ప్రధాన పట్టణాలకు మధ్యన హుజూరాబాద్ ఉండడం వల్ల ఈ సెంటర్ రావడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహాతో ఇటీవల పలుమార్లు చర్చించగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజూరాబాద్ నియోజకవర్గంలో వైద్య రంగంలో అనేక నూతన మార్పులు తీసుకొచ్చి పేదలకు సరైన సమయంలో వైద్య సేవలు అందిస్తున్నామని ప్రణవ్ పేర్కొన్నారు.



## అవసరం మీరకే రసాయన ఎరువులను వినియోగించాలి.....

### వ్యవసాయ ప్రొఫెసర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

రైతులు సాగు చేస్తున్న పంటలకు అవసరమేరకే రసాయన ఎరువులను వాడాలని వ్యవసాయ ప్రొఫెసర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల యాక్షన్ ప్లాన్ (ప్రజా పాలనప్రగతి ప్రణాళిక)లో భాగంగా, జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో సోమవారం "రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు" అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు గ్రామంలోని రైతులతో ముఖాముఖి చర్చించి, ప్రస్తుత సాగు పరిస్థితులపై విలువైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కె. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడుల కోసం మోతాదుకు మించి రసాయన ఎరువులు, ముఖ్యంగా యూరియాను వాడటం వల్ల సాగు ఖర్చు పెరగడమే కాకుండా నేల సారం దెబ్బతింటుందని అన్నారు. మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను ఎంచుకోవడం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన సూచించారు.తక్కువ యూరియా వాడకం అవసరం మేరకు మాత్రమే రసాయనాల వినియోగం ద్వారా పెట్టుబడి తగ్గించుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న సాగు నీటిని పొదుపుగా వాడుతూ భావితరాలకు అందించాలని స్థిరమైన ఆదాయం కోసం పంట మార్పిడి పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.సమాజానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించేందుకు సేంద్రీయ పద్ధతులపై మొగ్గు చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట కవితా లక్ష్మణ్, జక్కే కిరణ్, వ్యవసాయ విస్తరణాధికారి జి అచ్యుత్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పెట్టుకున్న దరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహించకూడదని పేర్కొన్నారు. గట్టుపల్లి గ్రామానికి చెందిన బి.హన్సిక తనకు కుల



ధ్రువీకరణ పత్రం మంజూరు చేయడం లేదని, స్కాలర్‌షిప్ కోసం అది చాలా అవసరమని మొరపెట్టుకోగా, తహసిల్దార్ వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భోజన్నపేట గ్రామానికి చెందిన ఆవుల వసంత ఇంటి నిర్మాణ అనుమతి కోసం చేసిన విన్నవంపై జిల్లా పంచాయతీ అధికారి స్పందించి పరిష్కరించాలని సూచించారు. రామగుండం అయోధ్య నగర్‌లో లింగం వెంకట్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, స్లాబ్ ఇల్లు నిర్మించి రేకుల ఇంటి పన్ను కడుతున్న యజమానిపై విచారణ జరిపి కొత్త పన్నుతో పాటు పెనాల్టీ వసూలు చేయాలని రామగుండం మున్సిపల్ కమిషనర్‌కు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం రావాల్సిన ఆదాయానికి గండి కొట్టేవారిపై కఠినంగా ఉండాలని చెప్పారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తీరు మారకుంటే రౌడీ షీటర్లపై పీడీ యాక్ట్ అమలు చేస్తాం

### - రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్,
### యూరిన్ నార్కోటిక్ పరీక్షలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** తీరు మారకుంటే రౌడీ షీటర్లపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ హెచ్చరించారు. సోమవారం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో గోదావరిఖని 1 టౌన్, 2 టౌన్, రామగుండం సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడవడిక కలిగిన వారితో కౌన్సిలింగ్ నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్ల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రౌడీ షీటర్ల నేరచరిత్ర,







ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రోజువారీ పనులు ముగించుకున్న తర్వాత నేరుగా ఇంటికి వెళ్లాలని, అనవసరంగా రోడ్లపై తిరుగుతూ ఎవరైనా ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో నేరాల్లో పాల్గొంటే శాశ్వతంగా జైలు జీవితం గడపాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఇదే సమయంలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో నేరాల నియంత్రణలో భాగంగా రౌడీ షీటర్లకు యూరిన్ టెస్ట్ ద్వారా నార్కోటిక్ పరీక్షలు నిర్వహించారు. మత్తు పదార్థాల వాడకం నిర్ధారణ అయిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని, వ్యసనాలకు బానిసైన వారిని డీ అడిక్షన్ సెంటర్లకు తరలిస్తామని తెలిపారు. 10 సంవత్సరాలుగా నేరాలకు దూరంగా ఉన్నవారి రౌడీ షీట్లు తొలగిస్తామని చెప్పారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ రవి వర్మ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన జీవితం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని 1 టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, రామగుండం సీఐ కృష్ణకుమార్, ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు, సబ్‌డివిజన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసుల విస్తృత తనిఖీ

### - పీకే రామయ్య కాలనీలో
### కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల అదుపునకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు సీఐ కృష్ణకుమార్ తెలిపారు.



ఉన్నతాధికారుల ఆదేశాలతో ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీకే రామయ్య కాలనీలో సోమవారం పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు మరియు నంబర్ ప్లేట్లు లేని 65 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, 1 కారును స్వాధీనం చేసుకుని



జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇన్సూరెన్స్ వంటి పత్రాలు వెంట ఉంచుకోవాలని స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి పట్టుబడితే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కాలనీలోకి వచ్చే కొత్త వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 నంబరుకు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నేరస్తులకు ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్నందున అపరిచితుల ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, ఓటీపీ వివరాలు ఎవరికీ చెప్పరాదని హెచ్చరించారు. మోసపోతే వెంటనే 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని వివరించారు. దొంగతనాలు, ప్రమాదాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఎవరైనా యాత్రలకు వెళ్ళినప్పుడు పోలీసులకు ముందస్తు



సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ కృష్ణకుమార్, గోదావరిఖని వన్ టౌన్ సీఐ 2 అఫ్జలోద్దీన్, ఎన్టీపీసీ ఎస్.ఐ ఉదయ్ కిరణ్, లచ్చన్న, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం.

**జూలపల్లి,ప్రభాతవార్త:** పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, జూలపల్లిలోని వార సంతకు వచ్చే ప్రజలు,రైతులకు ఇబ్బంది.కలగకూడదనే ఉద్దేశంతో దారుల్ ఖైర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు .ప్రతి సోమవారం వార సంత జరిగే రోజున,సంత ప్రాంగణంలో అసోసియేషన్ సభ్యులు ఉచిత చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సంతకు వచ్చే సామాన్య ప్రజలు,రైతులు ఎండలో అలసట చెందకుండా వారికి ఉపశమనం కలిగించాలనే చిన్న ప్రయత్నమే ఈ చలివేంద్ర సర్పంచ్ పాతకుల అనూష తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇతరులకు వీలైనంత వరకు సహాయం చేసుకోవాలి అని తెలిపారు.

# పెద్దపల్లి వార్త



# వేధింపులు, సైబర్ మోసాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



వేధింపులు, సైబర్ మోసాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి షీ టీమ్ ఇన్ ఛార్జ్ ఎస్.ఐ లావణ్య సూచించారు. జాగృతి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీమ్ ఇన్ ఛార్జ్ ఎస్.ఐ లావణ్య మహిళల భద్రత, బాలల రక్షణ, ఆన్ లైన్ మోసాలు మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఎస్.ఐ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతిరోజూ బస్టాండ్లు, ప్రధాన చౌరస్తాలు, జనసమ్మర్థ ప్రాంతాలు మరియు కళాశాలల వద్ద షీ టీమ్ నిరంతరం పహారా నిర్వహిస్తోందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు మరియు విద్యార్థినులు భయపడకుండా 6303923700 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అత్యాశకు లోనై సైబర్ నేరాలు, ఆన్ లైన్ మోసాలు మరియు లోన్ యాప్ ల బారిన పడవద్దని సూచించారు. ఎవరైనా ఆన్ లైన్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 నంబరుకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నా లేదా బెదిరింపులు ఎదురైనా వెంటనే 100 లేదా 112 నంబర్లకు డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు సురేష్, మోనిక, స్నేహలత పాల్గొన్నారు.

# దళిత యువకుడి దారుణ హత్య
# ముగ్గురు నిందితుల అరెస్ట్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనం సృష్టించిన దళిత యువకుడు జూల వంశీ హత్య కేసును గోదావరిఖని 2 టౌన్ పోలీసులు



అత్యంత చాకచక్యంగా ఛేదించారు. సోమవారం గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావుతో కలిసి నిందితుల అరెస్ట్ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ కేసులో అలేఖ్య, నీలం నవీన్, బుర్ర భాస్కర్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూల శంకరమ్మ తన కుమారుడు జూల వంశీ (ఎస్.సీ మాదిగ) గత నెల 29న ఇంటి నుండి వెళ్లి కనిపించకుండా పోయాడని మే 1న గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు, ఏసీపీ పర్యవేక్షణలో కాల్ డేటా, సీ.డీ.ఆర్ వివరాలను పరిశీలించగా, నిందితులపై అనుమానం వ్యక్తమైంది. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, వంశీని తామే హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. మృతుడు వంశీ, అలేఖ్య పదో తరగతి సమయంలో ప్రేమించుకున్నారు. ఆ తర్వాత అలేఖ్య నీలం నవీన్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. అయితే 2025 ఫిబ్రవరిలో జరిగిన పదో తరగతి గెట్ టు గెదర్ కార్యక్రమం తర్వాత వంశీ అలేఖ్య మొబైల్ నంబర్ తీసుకుని ప్రేమ పేరుతో తరచూ ఫోన్ కాల్స్, మెసేజ్‌లు చేస్తూ వేధింపులకు గురిచేశాడు. మూడు సార్లు అలేఖ్య ఫ్లాట్‌కు వెళ్లి గొడవకు దిగగా నవీన్, భాస్కర్ అతడిని మందలించారు. వంశీ వేధింపులు భరించలేక అలేఖ్య తన భర్త నవీన్, భాస్కర్‌తో కలిసి అతడిని హత్య చేయాలని కుట్ర పన్నారు. పథకం ప్రకారం ఏప్రిల్ 30న వంశీని హైదరాబాద్ రప్పించి భాస్కర్ ఫ్లాట్‌లో మద్యం తాగించారు. అనంతరం ముందుగానే సిద్ధం చేసుకున్న కత్తితో వంశీ ఛాతి, మెడ భాగాల్లో విచక్షణారహితంగా పొడిచి అక్కడికక్కడే హత్య చేశారు. సాక్ష్యాలు దొరక్కుండా లైజాల్‌తో గదిని శుభ్రం చేసి, మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్లు, మ్యాట్‌లో చుట్టి టాటా జెస్ట్ కారులో మంథని మండలం గాడుదులగండి లోయలో పడవేశారు. నిందితుల నుండి టాటా జెస్ట్ కారు (నంబర్ టీఎస్ 07 యూహెచ్ 6753) మరియు 5 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయండి

రామడుగు, ప్రభాతవార్త :

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నాడు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించే హిందూ ఏక్తయాత్రకు భారీగా జనాలు తరలిరావాలని యాత్రను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కట్ట రవీందర్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా హిందువులందరినీ ఏకతాటికి తీసుకురావడమే లక్ష ్యంగా గత 16 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ యాత్రకు ఈసారి మరింత ఎక్కువ హిందూ బంధువులందరూ రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిజెపి మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కట్ట రవీందర్, జిన్నారం విద్యాసాగర్ మండల మాజీ అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిట్టవేణి అంజిబాబు, ఎడవల్లి లక్షీ ్మకాంతరెడ్డి, మునిగంటి శ్రీనివాసచారి, దాసరి నరేందర్ బొమ్మకంటి భాస్కరాచారి, పర్లపల్లి శంకర్, కోటగిరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల లో ప్రవేశాలు పొందండి

మల్యాల/ ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్యాల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన అడ్మిషన్ల కోసం విద్యా వారోత్సవాల భాగంగా సోమవారం కళాశాలలో నూతన అడ్మిషన్లను పొందాలని కోరుతూ కరపత్రాలను ప్రిన్సిపాల్ మోతె శివరామకృష్ణ స్థానిక సర్పంచ్ జయ తో కలిసి ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్యాల మండలంలో పదో తరగతి పాస్ అయిన విద్యార్థులను కళాశాలలో చేర్పించడం లక్ష ్యంగా కరపత్రాలతో ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు, కళాశాలలో జరిగిన వార్షిక పరీక్షల్లో మల్యాల ప్రభుత్వ జూనియర్ రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడంతోపాటు 18 మంది విద్యార్థులు 400 పై బడి మార్కులు సాధించారని ప్రిన్సిపల్ శివరామకృష్ణ తెలిపారు. విద్యార్థులకు వేసవి సెలవుల్లో సైతం రెమెడియల్ తరగతులు నిర్వహించామని, రాబోయే పరీక్షల్లో సైతం విద్యార్థులు ఇంకా మెరుగైన మార్కులు సాధించడంతో పాటు ఎంసెట్, నీట్, జీ మెయిన్స్ తదితర పరీక్షలకు సంబంధించిన పూర్తి అవగాహన కల్పించామన్నారు,

## హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల

చొప్పదండి,ప్రభాతవార్త:



హనుమాన్ జయంతి సందర్భంగా ఈ నెల 12న కరీంనగర్ జిల్లాలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగరలో నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర ర్యాలీ ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్షీ ్మనారాయణ కోరారు. సోమవారం చొప్పదండి లో విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం సాయింత్రం నాలుగు గంటలకు పట్టణంలోని వైశ్య భవన్ నుండి ర్యాలీ ప్రారంభమవుతుంది ఈ ర్యాలీలో బారీ హనుమాన్, సీత రాముడు లక్ష ్మణుడు ప్రతిమ దేవుళ్ళ భారీ విగ్రహాల ప్రదర్శన మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు ఢిల్లీ తెలంగాణ రాష్ట్రల నుండి వచ్చిన కళాకారులు హాజరై వారి వారి కళలను ప్రదర్శిస్తుంటారన్నారు. కరీంనగర్ పట్టణం అంతా కాషాయంతో కళాకారులతో పూర్తిగా నిండిపోతుంది కావున హిందూ బంధువులు హనుమాన్ భక్తులు మహిళలు కళాకారులు పార్టీ లకు అతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని హిందూ ఏక్తా యాత్రను విజయవంతం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్షీ ్మనారాయణ కోరారు.

## వంటగది నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సత్యం

రామడుగు, ప్రభాత వార్త :



మండల కేంద్రం లోని తెలంగాణ మాడల్ స్కూల్ లో నాల్గు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న వంటగది కి సోమవారం నాడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు. అనంతరం పాఠశాల లో ఏర్పటు చేస్తున్న వేసవి శిక్షణ శిభిరం ను ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఈ క్యాంప్ లో కంప్యూటర్ శిక్షణ, డాన్స్, చిత్రలేకణం,ఇండోర్,అవుట్ డోర్ ఆటలను ఆదిస్తారని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్ధి ఈ శిక్షణ శిబిరా న్ని ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం ఇటీవలి పదవతరగతి, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేశ్వరి ఎమ్మార్వో రాజేశ్వరి, ఎస్సై రాజు, ఎమ్ ఈ వో రంగనాథ్, ప్రిన్సిపాల్ ఆడెపు మనోజ్ కుమార్,సర్పంచ్ మొయిజ్, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్,మార్కెట్ చైర్మన్ బొమ్మరవేణి తిరుమలతిరుపతి, నాయకులు పంజలా శ్రీనివాస్, ఉప్పు అంజనీ ప్రసాద్, కోలా రమేష్, మామిడి దిలీప్, అనుపురం పర్శరాములు,తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో నిరుపేదల సొంతింటి కల సాకారం

### సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న

గంగాధర,ప్రభాత వార్త :



నిరుపేదల సొంతింటి కల సాకారం కావడమే నిజమైన అభివృద్ధి అని గంగాధర గ్రామ సర్పంచ్ పడాల భాగ్యలక్షి ్మ రాజన్న అన్నారు.సోమవారం గంగాధర మండల కేంద్రంలోని గొల్లపెల్లి లత సత్తయ్య కు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన గృహంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సర్పంచ్, కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.. నిరుపేదలకు పక్కా గృహాలు కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎందరో కుటుంబాల్లో వెలుగులు నింపుతోందన్నారు. ఒక సామాన్య కుటుంబం తమ కష్టార్జితంతో, ప్రభుత్వ సహకారంతో సొంతింటిని నిర్మించుకోవడం ఎంతో సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. తమ ఇంటి గృహప్రవేశానికి విచ్చేసి, కొత్త బట్టలు పెట్టి గౌరవించిన సర్పంచ్ పడాల భాగ్యలక్షి ్మ రాజన్నకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.హౌసింగ్ ఏఈ యశ్వంత్, పొన్నం వెంకటేశం, మంత్రి మహేందర్,జంగిలి మహేష్,గంగాధర రమేష్ పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థికి సీఎం ప్రశంసిస్తూ లాప్ టాప్ అందజేత

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి బాస హారిక ఆల్ ఇండియా ఐఐటి మెయిన్స్ పరీక్షలలో అత్యుత్తమ పర్సంటేజ్ మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినందుకుగాను సోమవారం విద్యా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా విద్యార్థి హారిక ప్రశంసలు పొందినట్లు, ఈ సందర్భంగా ఆమె ప్రతిభ ప్రశంసిస్తూ ప్రోత్సాహకంగా ఒక ల్యాప్ టాప్ ను బహుమతిగా అందజేసినట్లు తాటిపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు,




# చొప్పదండి వార్త



## కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక వాయిదా

చొప్పదండి,ప్రభాతవార్త:




పురపాలక సంఘం చొప్పదండి లో సోమవారం నిర్వహించాల్సిన కో ఆప్షన్ సభ్యుల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు సమావేశం నిర్వహించగా సమావేశానికి ఒక్క సభ్యుడు కూడా హాజరు కాలేదు. దీంతో కోరం లేనందున సమావేశం వాయిదా వేయడంతోపాటు కోఆప్షన్స్ సభ్యుల ఎన్నికను వాయిదా వేసినట్లు కమిషనర్ నాగరాజు తెలిపారు.

## వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మండల విద్యాధికారి జ్యోతి

చొప్పదండి,ప్రభాతవార్త:



ప్రభుత్వం పాఠశాలలలో ఏర్పాటు చేస్తున్న వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చొప్పదండి మండల విద్యాధికారి జ్యోతి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చొప్పదండి మండల పరిధిలోని పెద్ద కుర్మపల్లి ఎంపీపీ ఎస్ లో వంటగదిని ప్రారంభించారు. విద్యార్థులకు మంచి భోజనం అందించాలని, అందుకు వంట గది తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిందిగా మండల విద్యాధికారి జ్యోతి కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దినకర్, ప్రధానోపాధ్యాయులు రేవతి, సర్పంచ్ సుగుణ తో పాటు వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సెన్సస్ ప్రోగ్రాం ప్రారంభం

చొప్పదండి,ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెన్సస్ ప్రోగ్రాంలో సోమవారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సూపర్వైజర్స్ అన్యుమరేటర్స్ సహాయంతో జనాభా గణనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇళ్లకు సంబంధించిన వివరాలు, ఇంటిలో ఎంతమంది ఉంటారో వారి వివరాలు సేకరించారు. గ్రామాల్లో ఇళ్ల సంఖ్య, ఆ ఇళ్లలో ఉన్న కుటుంబ సభ్యుల వివరాలతో పాటు, షెడ్యూల్డ్ కులాల జనాభా వివరాలను సేకరిస్తూ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాగంపేట సర్పంచ్ మామిడి రాజేశం, అన్ని గ్రామాల సర్పంచులు అన్ని గ్రామాల కార్యదర్శులు, రాగంపేట కార్యదర్శి అనిల్ కుమార్, సూపర్వైజర్ కర్ర వెంకటరామిరెడ్డి చంద శ్రీనివాస్, ఎన్యుమరేటర్స్ గంగేశం, నరసయ్య, ప్రమీల దేవి, బిజిలి కనకయ్య, రవికుమార్, ఎల్లయ్య పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

బుగ్గారం ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం రోజున బుగ్గారం మండలంలో బుగ్గారం, గోపులాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా కాంటాలు పూర్తయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, హమాలీల సమస్య ఉంటే అదనంగా డబ్బులు చెల్లించి కొనుగోలు పూర్తి అయ్యేవిధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు నిత్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి కొనుగోలు వేగవంతం అయ్యే విధంగా చూడాలని మంత్రి సూచించారు. బుగ్గారం మండల కేంద్రంలో అదనపు ధాన్యం



కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేయాలని స్థానిక రైతులు మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లగా అందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గోపులాపూర్ గ్రామంలో రైతులు యూరియా స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఖరీఫ్ సీజన్ కల్లా గోపులాపూర్ రైతులకు యూరియా పాయింట్ అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి. ఎస్ లత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## గొల్లపల్లిలో ఉచిత సమ్మర్ క్యాంపు ప్రారంభం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

విద్యార్థుల్లో సృజనాత్మకత, జ్ఞాన వికాసం పెంపొందించేందుకు గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న 15 రోజుల ఉచిత సమ్మర్ క్యాంపును సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి, ఎంఈఓ చెరుకు రాజన్న , ప్రిన్సిపాల్ రవి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంట్లో ఉండి సెల్ ఫోన్లు, టీవీలకు అలవాటు పడకుండా పాఠశాలకు వచ్చి వివిధ విద్యా, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. మండలంలోని 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ ఉచిత సమ్మర్ క్యాంపును వినియోగించుకోవాలని కోరారు. క్యాంపులో విద్యార్థులకు



పాఠ్యాంశాలతో పాటు వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మక కార్యక్రమాలు, ఆటలు, కళా ప్రదర్శనలు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు

## మౌలిక సదుపాయాలు కల్పించడమే ఈ ప్రభు త్వ ధ్యేయం

వెల్గటూర్ ప్రభాతవార్త :

ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు కేటాయిస్తున్నారని విద్యార్థులు ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు , వెల్గటూర్ మండలం కుమ్మరపల్లి మోడల్ స్కూల్ లో సోమవారం సమ్మర్ క్యాంపును మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థులకు గొప్ప స్థాయిలో విద్యను అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు ఇందులో భాగంగా అన్ని ప్రభుత్వ రంగ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నామని అన్నారు కుమ్మరిపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థులు జగిత్యాల జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు మోడల్ స్కూల్ కిచెన్ షెడ్ నిర్మాణం కొరకు ఇప్పటికే 10 లక్షలు కేటాయించామని మోడల్ స్కూల్ విద్యార్థులకు కావలసిన గ్రామంలో లేవలింగ్ చేయిస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్ మాట్లాడుతూ విద్యార్థులు సమ్మర్ క్యాంప్ ఉపయోగించుకొని అన్ని రంగాలలో రాణించాలని వారికి సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక మండల అధికారులు పాల్గొన్నారు

## క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ.

ధర్మపురి,ప్రభాతవార్త.



ధర్మపురి పట్టణంలోని 13 వ వార్డ్ పరిధిలో గల క్రీడాకారులకు ప్రభుత్వం అందించిన రూ.40 వేల విలువ గల క్రికెట్ కిట్లను వార్డ్ కౌన్సిలర్ చీపిరిశెట్టి రాజేష్ సోమవారం పంపిణీ చేశారు. బ్యాట్లు,ప్యాడ్స్,గ్లోవ్స్, తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో వీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సహకారంతో 13 వ వార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## నిందితున్ని వెంటనే అరెస్ట్ చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



కేంద్ర సాయమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వేణు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడనే నేరముతో ఫోక్సో కేసు పెట్టిన ఇప్పటి వరకు అరెస్ట్ చేయకపోవడం వెనుక రేవంత్ సర్కారు అండ ఉన్నట్లు ఆరోపించారు. కేసును నీరుగార్చే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. హోం మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే పోలీసులు అరెస్టు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన బాలికతో పాటు వారి కుటుంబ సభ్యులపై పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. పోక్సో కేసు కాకుండా సాధారణ కేసు నమోదు చేసి కేసు మొత్తాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. మంత్రుల కొడుకుల కైతే ఒక న్యాయం, ఇతరులకు మరొక న్యాయం ఉంటుందా అని ప్రశ్నించారు. వెంటనే బండి సంజయ్ కొడుకు భగీరథ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేశారు.

## సిరిసిల్ల మహిళా ఆధ్యాత్మిక అద్భుతం

**700 శ్లోకాలు కంఠస్థం చేసి స్వర్ణ పతకం కైవసం**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన దొంతుల స్రవంతి అరుదైన ఆధ్యాత్మిక ఘనతను సాధించి జిల్లా పేరును మారు మోగించారు. మైసూరు దత్తపీఠాధిపతి పరమపూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ సంకల్పంతో నిర్వహిస్తున్న భగవద్గీత పారాయణ కార్యక్రమంలో ఆమె అత్యంత ప్రతిభ కనబరిచారు. భగవద్గీతలోని 18 అధ్యాయాలకు సంబంధించి మొత్తం 700 శ్లోకాలను స్రవంతి అనర్గళంగా, అక్షర దోషం లేకుండా కంఠస్థం చేసి పారాయణ చేశారు. ఆమె భక్తిని, పట్టుదలను గుర్తించిన మైసూరు ఆశ్రమ నిర్వాహకులు ఆమెను స్వర్ణ పతకంతో ఘనంగా సత్కరించారు. స్వామీజీ పర్యవేక్షణలో జరిగిన కఠినమైన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, ఈ గౌరవాన్ని దక్కించుకోవడం విశేషం. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులతోనే ఇది సాధ్యమైందని, గీతా పారాయణం తనలో మానసిక ప్రశాంతతను, ఆత్మవిశ్వాసాన్ని నింపిందని పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన మహిళ ఇంతటి ఘనత సాధించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్య కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా అనుకూలంగా ఉంది

తిరుమలగిరి మే 11 ప్రభాతవార్తతెలంగాణ

ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. కళాశాలలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన. ఐ ఎఫ్ పి, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ మరియు,ఐడీపీ, ఇంటరక్టివ్ డిజిటల్ ప్యానెల్స్ లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన, సాంకేతిక విద్యాబోధన అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. డిజిటల్ పద్ధతిలో పాఠాలు వినడం వల్ల విద్యార్థులకు అంశాలు సులభంగా అర్థమవుతాయని, తద్వారా ఫలితాలు మెరుగుపడతాయని ఆకాంక్షించారు. అనంతరం 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి కళాశాల ప్రవేశాల ఇంటర్మీడియట్ అడ్మిషన్ల గోడ పత్రికను, కరపత్రాన్ని ఎమ్మెల్యే విడుదల చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలను తీర్చిదిద్దుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ మండల విద్యాధికారి హేమ్ శాంతయ్య మున్సిపల్ కమిషనర్ వెంకన్న తుంగతుర్తి పిఎసిఎస్ చైర్మన్ సైదులు విద్యాశాఖ ఏఈ రంగారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లారీలు రావాలని మొక్కజొన్న రైతుల రాస్తారోకో.

తిరుమలగిరి మే 11 ప్రభాతవార్త.

తిరుమలగిరి మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో మొక్కల జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మొక్కజొన్నలు కాంటాలు అయిన లారీలు రాకపోవడంతో ఎగుమతి చేయడం లేదని మొక్కజొన్న రైతులు తిరుమలగిరి మార్కెట్ యార్డ్ ఎదురుగా సూర్యాపేట జనగామ రోడ్డుపై రాస్తారోకో చేసి నిరసన తెలిపారు రైతులకు న్యాయం చేసే వరకు రాస్తారోకో విరమించ చేసేది లేదని రైతులు ఆందోళన చేశారు మొక్కజొన్నలు కాంట్రాక్ట్ చేసి పది నుండి 20 రోజులు కావస్తున్న లారీలు రాక ఎగుమతి చేయడం లేదని వెంటనే లారీలు పంపి ఎగుమతి చేయించాలని వారు అన్నారు విషయం తెలుసుకున్న తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్ రెడ్డి మరియు పి ఎస్ సి ఎస్ సీఈవో విజయ్ కృష్ణ సంఘటన స్థలానికి వచ్చి త్వరలోనే లారీలు వచ్చే విధంగా చేసి లోడింగ్ అన్లోడింగ్ చేయిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకోను విరమించారు

# ఘనంగా ఇంటర్ విద్యా వారోత్సవాలు

**రామగిరి ప్రభాతవార్త**

ప్రభుత్వ జూనియర్ కళాశాల కమాన్‌పూర్ (గుండారం) లో ఇంటర్ విద్య ప్రణాళిక వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కళాశాల ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసి చైర్మన్ వైనాల రాజు హాజరై మాట్లాడారు. కళాశాలలో అత్యంత మెరుగైన వసతులు, అత్యాధునిక ప్రయోగశాలలు, ఉత్తమ బోధనతో విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు. పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కళాశాల విశేషంగా కృషి చేస్తోందని తెలిపారు. కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఈ కళాశాలలో అడ్మిషన్లు తీసుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఎస్సై కొట్టే. ప్రసాద్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కళాశాల విద్యార్థులు క్రమశిక్షణతో ఇంటర్ పూర్తి చేసి ఉన్నత విద్య వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు. ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులను ఉత్తమ మార్గంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు. యాంటీ డ్రగ్, సైబర్ క్రైమ్, షీ టీమ్స్ వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులు చెడు మార్గాల వైపు ఆకర్షితులు కాకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో కళాశాలలో సైన్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. క్రీడల కోసం రూ.25,000 మంజూరు కావడంతో క్రీడా పరికరాలు కొనుగోలు చేసి విద్యార్థుల మానసిక ఉల్లాసానికి తోడ్పడుతున్నామని చెప్పారు. అత్యాధునిక బోధన కోసం ప్రభుత్వం ఐ ఫ్ పి ప్యానెల్స్ మంజూరు చేసిందన్నారు. జే ఈ ఈ మే న్ అడ్వాన్స్, ఎఫ్ సెట్, నీట్ బోధనకు ఇవి ఎంతో తోడ్పాడుతున్నాయని చెప్పారు. కళాశాల ప్రహరీ



గోడ నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు. గత ఏడాది 130 నుండి 205 అడ్మిషన్లు పెరిగాయని, ఈ సంవత్సరం 250 అడ్మిషన్ల లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాఘవపూర్ సర్పంచ్ చామంతి ప్రవేశాల ప్రచారకరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం అతిథులు ఐ ఫ్ పి ప్యానెల్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ శిరీష, యుపిఎస్ హెచ్‌ఎం, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథని వార్త

# చెరువు నీటిని వృధాగా వదులుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి



**రామగిరి ప్రభాతవార్త**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోగల చీమలచెరువు నుండి నీటిని తూముల ద్వారా నీటిని వృధాగా వదులుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ రైతులు సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మానస కు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు చేపలు పట్టడం కోసం వేరే గ్రామానికి చెందిన వారికి చెరువును లీజుకి ఇవ్వడం జరిగిందని దీంతో చెరువులోని నీటిని చేపలు పట్టడం కోసం తూముల ద్వారా వృధాగా వదలడం జరుగుతుందని దీనివల్ల, సకాలంలో వర్షాలు పడకపోతే పంటలకు ఇబ్బందిగా మారుతుందని, పశువులకు నీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని కావున దీనిపై విచారణ జరిపి నీటిని వృధాగా వదులుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**రామగిరి ప్రభాతవార్త**

సింగరేణి కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఆర్ జి త్రీ ఏరియా ఓసీపి 1 గని మేనేజర్ రావుల పాపయ్య కు వినతి పత్రం అందజేశారు. సోమవారం ఓసీపి 1 సైట్ ఆఫీసులో ఐఎన్‌టీయూసీ నాయకులతో కలిసి గేటు మీటింగ్ నిర్వహించిన అనంతరం, గడ్డం తిరుపతి యాదవ్ కార్మికులతో కలిసి గని మేనేజర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యలను, గనిలో నెలకొన్న పలు ఇబ్బందులను గని మేనేజర్‌కు వివరించారు. వీటి పరిష్కారం కోసం పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే చర్యలు చేపట్టేలా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కార్మికుల సంక్షేమం కోసం, పెండింగ్‌లో ఉన్న 15 కీలక సమస్యలను వినతి పత్రంలో పొందుపరిచారు. కార్మికుల స్వంతింటి కల 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి 30 లక్షల బ్యాంక్ లోన్ మంజూరు,



సర్వీస్ రికార్డుల్లో కార్మికుల పేర్ల తప్పులు సవరణ, జులై 31 నాటి మెడికల్ బోర్డును రద్దు చేసి తిరిగి న్యాయంగా నిర్వహణ, అండర్‌గ్రౌండ్ అన్‌ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్‌మెన్‌లకు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్, కార్మికులకు కూడా అధికారుల మాదిరిగా పెర్క్స్ పై ఇన్‌కం టాక్స్ మాఫీ, కొత్త గనుల ప్రారంభం, మూతపడుతున్న గనుల స్థానంలో నూతన గనుల ఏర్పాటు, కొత్త క్వార్టర్స్ నిర్మాణం, కార్మికులకు నష్టం కలిగించే కొత్త బదిలీ విధానాన్ని ఉపసంహరణ, మెరుగైన క్యాడర్ స్కీం, కొత్త ప్రమోషన్ పాలసీ, విజిలెన్స్ పేరిట పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ కేసులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్, రిటైర్డ్ కార్మికులకు 25 లక్షల వరకు మెడికల్ ఖర్చులు చెల్లింపు,

విజిలెన్స్ కేసులకు లోక్ ఆదాలత్ ద్వారా ఒకేసారి పరిష్కారం, 11వ వేజ్ బోర్డు వెంటనే సమావేశపరచి అమలుకు కృషి, సింగరేణి ఆసుపత్రిలో క్యాథ్‌ల్యాబ్ వెంటనే ప్రారంభించాలని, సెంటినరీ కాలనీ డిస్పెన్సరీలో పర్మినెంట్ డాక్టర్లు, ఫీజియో డాక్టర్ల ఏర్పాటు తదీతర సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకుని సింగరేణి కార్మిక లోకానికి న్యాయం చేయాలని ఆర్ జి త్రీ ఏరియా ఓసీపి 1 ఐఎన్‌టీయూసీ తరపున ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ గని పిట్ కార్యదర్శి తోకల ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సయ్యద్ సలీం, రాంచందర్ రావు, నరేష్ కుమార్, సాతిని నాగరాజులతో పాటు ఇతర యూనియన్ నాయకులు, మహిళ, కాంట్రాక్టు, ప్రైవేట్ డ్రైవర్లు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# నూతన గదుల నిర్మాణం



**ముత్తారం, ప్రభాతవార్త:**

విద్యా వసతుల మెరుగుదలే లక్ష్యంగా నూతన తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నట్లు జిల్లెల్లపల్లి సర్పంచ్ గడ్డం రాజేశం తెలిపారు. సోమవారం ముత్తారం మండలం జిల్లెల్లపల్లి న్యూ ప్రాథమిక పాఠశాలలో నూతన తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఎంఈఓ హరిప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా విద్యా వసతులను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ నూతన తరగతి గదుల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. విద్యా అభివృద్ధికి ఇది ఒక మంచి అడుగు అని వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుల్ల రాజేందర్, ఉపాధ్యాయులు జినుకల వెంకటేష్, సెక్రటరీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీవాణి ప్రవీణ్, వార్డు సభ్యులు గడ్డం గట్టయ్య, అనవేనా తిరుమల, సిద్ద సమ్మయ్య, గ్రామ పెద్దలు గడ్డం రఘుపతి, జన్నె రామచంద్రం, పన్నాల సురేష్, శ్రీనివాస్, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి ద్వారా రైతులు అధిక దిగుబడి

**రామగిరి ప్రభాతవార్త**

ప్రతి రైతు పంట మార్పిడి ద్వారా అధిక లాభాలు సాధించవచ్చుఅని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, జగిత్యాల వ్యవసాయ కల్చరల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.అర్చన అన్నారు. సోమవారం గుండారం రైతువేదికలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 99 రోజుల కార్యక్రమంలో భాగ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరం మేరకే రసాయన



ఎరువులు వినియోగించాలని సూచించారు. వర్షాకాలం సాగుకు రైతులు ఏ విధంగా సిద్ధం కావాలో అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా నేల ఆరోగ్యం, సమగ్ర ఎరువుల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. అవసరం మేరకే రసాయనిక ఎరువులను వినియోగించాలని సూచించారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ మాట్లాడుతూ వినియోగదారుల ఆహారపు అలవాట్లకు అనుకూలమైన సన్న వరి రకాల గురించి, సమగ్ర పంటల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనూష, రైతులు నిమ్మతి శ్రీనివాస్, ముదాం కొమురయ్య, బోయిని బాలకృష్ణ, నిమ్మతి రమేష్, బొంపల్లి పోశాలు, పాల్గొన్నారు.

# కళాశాలల్లో ప్రజా పాలనా కార్యక్రమాలు డిజిటల్ బోర్డు ఆవిష్కర

**మంథని ప్రభాతవార్త:**

ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం ప్రభుత్వ జూనియర్ బాలికలు, బాలుర కళాశాలల్లో పలు కార్యక్రమాలు చేపట్టారు. బాలుర కళాశాలలో మంథని మున్సిపాల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ , వైస్ ఛైర్మన్ సహేందర్



రెడ్డి, మూడో వార్డు కౌన్సిలర్ రాజు గౌడ్ ఐఎఫ్‌ఎస్సి మరియు ఐడీపీఎస్ డిజిటల్ బోర్డులను ఆవిష్కరించి ప్రభుత్వం చేపడుతున్న వివిధ వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. కళాశాల అభివృద్ధికి తమ వంతు సాయం అందిస్తారని పేర్కొన్నారు. బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ ఈ ఏడాది విద్యార్థులు సాధించిన మార్కులతో ముద్రించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమాల్లో బాలికల కళాశాల ప్రిన్సిపాల్ బాలోజీ, బాలుర ఇన్చార్జి ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ,అధ్యాపక , అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# సివిల్ సప్లై శాఖపై.. కేడీసీసీ బ్యాంక్ అధికారుల పెత్తనం.

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త**

మండలంలోని లింగంపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు వ్యవహారం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అధికారికంగా వడ్ల కొనుగోళ్లు చేపట్టాల్సింది సివిల్ సప్లై శాఖ అయినప్పటికీ, కేడీసీసీ బ్యాంక్ అధికారుల పెత్తనం కారణంగా కొనుగోలు ప్రక్రియ పూర్తిగా దెబ్బతింటోందని రైతులు ఆరోపిస్తున్నారు. దాదాపు నెలరోజులుగా లారీలు లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లింగంపల్లి గ్రామంలో ఇప్పటివరకు కేవలం మూడు వేల క్వింటాళ్ల వడ్లు మాత్రమే కొనుగోలు చేసినట్లు రైతులు చెబుతున్నారు. అయితే మార్కెట్ యార్డులో ఇంకా 20 వేల క్వింటాళ్లకు పైగా వడ్లు కొనుగోలు జరగాల్సి ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. కొనుగోలు కేంద్రంలో వడ్లు కుప్పలుగా పేరుకుపోయి ఉండగా, రైతులు రోజుల తరబడి మార్కెట్ యార్డుల వద్దే నిరీక్షిస్తున్నారు

**సివిల్ సప్లై అధికారుల ఆదేశాలకు లెక్క లేదా..**

..?ఇటీవల లింగంపల్లి గ్రామంలో వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయాలని సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అవి క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేడీసీసీ బ్యాంక్ అధికారుల జోక్యం, నిర్లక్ష్యం వల్లే కమిషనర్ ఆదేశాలు అమలుకాకుండా పోతున్నాయని ఆరోపిస్తున్నారు.

**కేడీసీసీ బ్యాంక్ అధికారుల ఇష్టారాజ్యం**

మరోవైపు కేడీసీసీ బ్యాంక్ సిబ్బంది కనీసం మార్కెట్ యార్డును పరిశీలించకపోవడం దౌర్భాగ్యకరమని రైతులు మండిపడుతున్నారు. ధాన్యం నిల్వలు ఎంత ఉన్నాయి, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారు అనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను చూస్తే మరో నెల రోజులైనా వడ్ల కొనుగోళ్లు పూర్తవుతాయాఇప్పటికే పంట కోతకు భారీగా ఖర్చులు పెట్టిన రైతులు, ధాన్యం అమ్మకాలు నిలిచిపోవడంతో అప్పుల భారంతో కుంగిపోతున్నారు. మరో పది రోజుల్లో వర్షాకాల పంటల సీజన్ ప్రారంభం కానుండటంతో పాత ధాన్యం విక్రయాలు పూర్తికాకపోవడం రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. అకాల వర్షాలు కురిస్తే మార్కెట్ యార్డులో నిల్వ ఉన్న ధాన్యం తడిసి భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని చెబుతున్నారు. కలెక్టర్ జోక్యం చేసుకోవాల్సిందే.. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని, లింగంపల్లి గ్రామంలో నిలిచిపోయిన వడ్ల కొనుగోళ్లు వెంటనే ప్రారంభించి, లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సమ్మర్ క్యాంప్‌తో విద్యార్థుల్లో నైపుణ్య వికాసం

**..వేములవాడ రూరల్ ప్రభాతవా**

వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా వారోత్సవాల భాగంగా 15 రోజుల సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, కళా ప్రతిభ, చేతిపనులపై ఆసక్తి పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు.విద్యార్థులకు ఉచితంగా క్లాసికల్ డాన్స్ శిక్షణ, అల్లికలు, కుట్లు, పెయింటింగ్ కార్యకలాపాలు నిర్వహించి, అవసరమైన పెయింటింగ్ కిట్లు మరియు శిక్షణ సామగ్రి పంపిణీ చేశారు. పాఠ్యాంశాలకు తోడు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ఈ క్యాంప్ ముఖ్య ఉద్దేశ్యంగా ఉంది.ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రావు గారు, ఎంఈఓ కిషన్ గారు, ఉపాధ్యాయ బృందం, గ్రామపంచాయతీ సర్పంచ్ జంకె మధు గారు, వార్డు సభ్యులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు.సమ్మర్ క్యాంప్ చివరి రోజున విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు

## మహిళ సంఘం నిధులు గోలుమాల్

**లెక్కలు చూపని సీఏ ఆరేళ్లుగా నిధులు పక్కదారి సిఏ పేరిట ఉన్న ఫర్టిలైజర్ ను మార్చాలని మహిళల డిమాండ్ కలెక్టర్ కు గ్రామ సమాఖ్య సంఘ సభ్యులు ఫిర్యాదు**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

గ్రామ సమాఖ్య సంఘంలో నిధులు గోల్ మాలు అయ్యాయి. గత ఆరేళ్లుగా గ్రామ సమాఖ్య సంఘంలో ఆదాయ వ్యయాలు చూపకుండా సి ఏ తచ్చారం చేస్తుంది. ప్రభుత్వం మంజూరు చేసిన ఫర్టిలైజర్ ను సైతం తన పేరిట ఉంచుకొని లెక్కలు చెప్పకుండా దాటవేస్తుంది. దీంతో విసుకు చెందిన మహిళా సంఘ సభ్యులు గ్రామ సమాఖ్య సంఘంలో జరుగుతున్న అవకతవకలను పై విచారణ జరిపి నిధులు గోల్ మాలు పై విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ కు సంఘ సభ్యులు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్తనపేట విశ్వ దర్శిని గ్రామ సమాఖ్య సంఘంలో 27 మహిళ సంఘాలు ఉన్నాయి. గతంలో పనిచేసిన సిఏ 20192025 పనిచేసే, ఇటీవల రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫర్టిలైజర్ను మంజూరు చేయగా తన పేరిటనే రిజిస్టర్ చేయించుకుంది. కాగా ఫర్టిలైజర్ లో వచ్చిన లాభాలు ఖర్చుల వివరాలను చెప్పకుండా తన వద్దనే అంటిపెట్టుకుంది. సిఏ గా రాజీనామా చేసినప్పటికీ ఫర్టిలైజర్స్ ను మాత్రం మరొకరికి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుంది. సి ఏ పని చేసిన కాలంలో జరిగిన ఆదాయ వ్యయాలపై పూర్తిస్థాయిలో ఆడిటింగ్ నిర్వహించి, లక్షల నిధుల గోలుమాలు పై విచారణ జరిపించాలని గ్రామ సమైక్య సంఘ సభ్యులు జిల్లా కేంద్రంలోని కలెక్టర్లో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు. కాగా ఈ విషయమై గ్రామంలో చర్చనీయాంశంగా మారింది

## బండి సంజయ్ కుమారుడిని అరెస్ట్ చేయాలి

**చందుర్తి /ప్రభాతవార్త:**

బండి సంజయ్ కుమారుడు పై ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని చందుర్తి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ బండి భగీరథ పై కేసు నమోదు చేసి 48 గంటలు గడిచిన ఇంకా అరెస్ట్ చేయకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారన్నారు. కేసు దర్యాప్తు నిష్పక్షపాతంగా జరగాలంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవికి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారయత్నానికి ఒడిగట్టిన బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథును తక్షణమే అరెస్ట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మరాటి మల్లిక్,మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ లు దప్పుల అశోక్, ఎనుగుల శ్రీనివాస్, సర్పంచ్ లు కపిల శంకర్, షహనాజ్ సమీర్, నాయకులు ఎండి ఇస్మాయిల్, పోతరాజు తిరుపతి, గసికంటి కిషన్, ముద్దసాని వెంకటేష్, గొల్లపల్లి హరిబాబు, మర్రి రాములు, లక్కర్సు రాజేశం, మర్రి చిన్న రాములు, తదితరులు పాల్గొన్నారు



# రైతుల ధర్నాను అడ్డుకున్న పోలీసులు

**చందుర్తి / ప్రభాతవార్త**



కొనుగోలు కేంద్రంలో ధాన్యం ను మిల్లుకు తరలించేందుకు లారీలు రావడంలేదని రాస్తారోకో చేపట్టేందుకు రైతులు సిద్ధం కాగా పోలీసులు అడ్డుకున్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రంలో తూకం వేసిన ధాన్యం బస్తాలను మిల్లుకు తరలించేందుకు లారీలు రాకపోవడంతో మల్యాల గ్రామంలోని బస్టాండ్ ప్రాంతంలో రాస్తారోకో చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు, ఐకెపి అధికారులు మల్యాలకు చేరుకొని రైతులతో మాట్లాడారు. ధాన్యం తరలింపుకు లారీలకు బదులుగా ట్రాక్టర్లను ఏర్పాటు చేస్తామని, వెంటనే ట్రాక్టర్లను ఏర్పాటుచేసి ధాన్యాన్ని తరలింపు మొదలు పెట్టారు. దీంతో రాస్తారోకో కార్యక్రమాన్ని రైతులు విరమించుకున్నారు

## గ్రామస్తులకు టిబి వైద్య పరీక్షలువైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

**రుద్రంగి ప్రభాత వార్త**



: రుద్రంగి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం టిబి ముక్త భారత్ అభియాన్లో భాగంగా వైద్యాధికారులు వేణుమాధవ్ టిబిపై గ్రామస్తులకు అవగాహన కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు వేణుమాధవ్ మాట్లాడుతూ రా జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్, జిల్లా వైద్యాధికారిని రజిత ఆదేశాల మేరకు గ్రామంలో బిపి, షుగర్, అస్తమా, దగ్గు, దమ్ము, వారం రోజులుగా జ్వరం ఉన్న, పొ గత్తాగే వారు, పొగాకు తినే వారితో పాటు టిబి వ్యాధి ఉన్న ఎక్స్ రే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రుద్రంగిలో దాదాపు 88 మందికి గ్రామస్తులకు ఎక్స్ రే తీసి మందులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, నాయకులు అభిలాష్, అరవింద్, ఎంఎల్ హెచ్ పి లు లక్ష్మీప్రసన్న, అర్చన, ఎఎన్ఎంలు రాజేశ్వరి, విజయ, ఆశాలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.

**రుద్రంగి ప్రభాత వార్త**



: పేదల స్వంత ఇంటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రుద్రంగి మండ లకేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా నాయకులు, అధికారులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల స్వంత ఇంటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యువత, చిన్నారులు క్రీడలపై దృష్టి సారించాలి

**రుద్రంగి ప్రభాత వార్త :**

గ్రామీణ యువత, చిన్నారులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలని చందుర్తి సిఐ రవీందర్ అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పీటీ దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని చందుర్తి సిఐ రవీందర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడ లవల్ల క్రమశిక్షణ పెరుగుతుందని, మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. యువకులు, విద్యార్థులు, చిన్నారులు వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం యువకులు, చిన్నారులతో కలిసి వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు కర్రవత్తుల చంద్రు, దేశవేణి శ్రీనివాస్, అరిపెల్లి రవి, గసికంటి అరుణ్, అలువాల నవీన్, ప్రవీణ్, ప్రశాంత్ తో పాటు పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, చిన్నారులు తదితరులు ఉన్నారు



# ఇంతకి ఈ సమ్మక్క ఎవరు..? లవ్ జీహాదీ.. అమె జీవం తీసిందా..?

## అనాథగా మారిన నాలుగేళ్ల బాలుడు.. చేతిపై.. సమ్మక్క సలీం, అమ్మ..?
## వరంగల్ ఎంజిఎంలో మృతదేహం.. జమ్మికుంటలో సర్వత్ర చర్చ...?

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
అసలే మండుతున్న ఎండకాలం.. పట్టపగలు రోడ్లపై కనిపించేవారి సంఖ్య తగ్గిపోయింది. అలాంటిది రైల్వేస్టేషన్ బుకింగ్ కౌంటర్ సమీపంలో ఒక్కసారిగా నాలుగేళ్ల బాలుడిని చేతపట్టుకుని వచ్చిన ఆ 30సంవత్సరాల మహిళ. కుప్పకులిపోవడం.. ఆ వెనువెంటనే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోవడంతో రైల్వేస్టేషన్‌లో అంతంత మాత్రంగా ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనలు వ్యక్తం చేయడంతో రైల్వేస్టేషన్ సిబ్బంది గమనించి 108 వాహనంలో ఆసుపత్రికి తరలించినప్పటికి ప్రాణాలు కోల్పోయిన ఆ సమ్మక్క అనే మహిళ ఎవరు..? ఆమె వెంట ఉన్న నాలుగేళ్ల బాలుడు అమ్మ కోసం కన్నీరు మున్నీరు అవుతున్న దృశ్యాలు చూసేవారిని కంటతడిపెట్టించిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట రైల్వేస్టేషన్ ఒకటో నెంబర్ ప్లాట్ ఫాంపై ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది.

పూర్తి వివారాల్లోకి వెళ్తే.. రైల్వే రామగుండం హెడ్ కానిస్టేబుల్ జి తిరుపతి వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.. రైల్వేస్టేషన్ బుకింగ్ కౌంటర్ సమీపంలో ఒక్కసారిగా మహిళ స్పృహ తప్పిపడిపోయిన విషయాన్ని ప్రయాణికులు తమ దృష్టికి తీసుకురావడంతో హుటాహుటిన 108 వాహనాన్ని రప్పించి, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి వెనువెంటనే తరలించి ప్రథమ చికిత్స అందించగా, ఆమె ఆరోగ్యం క్షీణించిందని జమ్మికుంట ఆసుపత్రి వైద్యులు వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి ఆమె మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతురాలి ఒంటిపై నీలం రంగు ప్యాంట్, పింక్ బ్లూ, ఎల్లో రంగుల డిజైన్ ఉన్న పై దుస్తులు ఉన్నాయని పోలీసులు వెల్లడించారు.

**మృతురాలి చేతిపై సమ్మక్క.. సలీం..? ఎవరు ఈ సలీం..?**

తెలంగాణ ప్రాంతంలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలు వంద సంవత్సరాల పై చరిత్రగా ఉండడంతో ఈ ప్రాంత ప్రజలు సమ్మక్క అని పిల్లలకు పేర్లు పెడుతూ ఉంటారు. చేతిపై పొడిపించుకున్న పచ్చబొట్టు సమ్మక్కగా ఉండడం, ఆ తర్వాత సలీం అన్న మరో పేరు.. ఉండడంతో మృతురాలిని చూసినవారందరు ఈమె లవ్ జీహాదీ వలలో చిక్కి మోసపోయి ఉంటుందా..? లేక ముస్లిం వ్యక్తి పేరు పచ్చబొట్టుగా పొడిపించుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఆమె వెంట 4 సంవత్సరాల వయస్సు ఉన్న బాలుడు ఉన్నాడు. తల్లి మరణంతో ఆ చిన్నారి దిక్కులేని వాడు కావడంతో రైల్వే పోలీసులు సురక్షితంగా చైల్డ్ హోంకు తరలించారు. ఆ బాలుడికి సరైన రీతిలో తెలుగు మాటలు అంతగా మాట్లాడలేకపోతున్నాడు. అమ్మ పేరు అడగగా పూజ అని, నాన్న పేరు అడగగా ఆకాశానికేసి చూపిస్తుండడంతో మృతురాలి జీవితం ఎక్కడో అస్తవ్యస్థంగా మారి అసువులు బాసినట్లు ప్రజలు అనుకుంటున్నారు. మృతురాలి వద్ద ఎలాంటి గుర్తింపుకార్డులు లేకపోవడం, బాలుడు సరైన మాటలు రాకపోవడం ఆమె ఎక్కడి నుండి రైల్వేస్టేషన్‌కు వచ్చిందనేది మిస్టరీగా మారింది. ప్రస్తుతం ఈ గుర్తుతెలియని మృతదేహం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి మార్చురీలో భద్రపర్చినట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. మృతురాలిని గుర్తించిన వారు ఎవరైన ఉంటే.. జి ఆర్పి పోలీసులకు 99493 04574, 87126 58604 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని రైల్వే పోలీస్ తిరుపతి విజ్ఞప్తి చేసారు. మృతురాలి నోటి నుండి రక్తం రావడం, మోఖంపై చిన్న గాయాలు ఉండడం పలు అనుమానాలకు తావిస్తున్నది. వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి పోస్టుమార్టం రిపోర్డు వస్తే కానీ పూర్తి వివరాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు. చేతిపై పచ్చబొట్టు పొడిపించుకున్న సమ్మక్క పేరుతో పాటు సలీం అని పచ్చబొట్టు వేయించుకోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. మృతురాలు లవ్ జీహాదీలో చిక్కి అర్థాంతరంగా అసువులు బాసిందా..? అన్న కోణంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.





# అంగన్వాడి పాఠశాలలో కుళ్ళిపోయిన గుడ్లు గడువు దాటిన పాలు పంపిణీ

## పట్టించుకోని అధికారులు

**మంథని ప్రభాతవార్త:**
గర్భిణీ స్త్రీ లకు బాలింతలకు చిన్నారులకు అందించాల్సిన పౌష్టికాహారంలో కుళ్ళిపోయిన కోడి గుడ్లు గడువు దాటిన పాలను అందించడంతో వారు ఆరోగ్య పరిస్థితి ఏమో గాని ఆసుపత్రి పాలు





అవుతున్నారు. అంగన్వాడి పాఠశాలలో అందించాల్సిన పౌష్టికాహారం పర్యవేక్షించాల్సిన సూపర్వైజర్లు నిర్లక్ష్యంతో పట్టించుకోకపోవడం వలన లబ్ధిదారులకు నాసిరకమైన పౌష్టికాహారం అందిస్తున్నారు. మంథని పట్టణంలోని బోయినపేట అంగన్వాడి పాఠశాలలో కుళ్ళి పోయిన గుడ్లు గడువు దాటిన పాలు అందించారని పలు లబ్ధిదారులు బాహటంగా ఫిర్యాదు చేస్తున్నారు. అదేవిధంగా మంథని మండలంలోని పలు గ్రామాల అంగన్వాడి పాఠశాలలకు కుళ్ళిపోయిన కోడిగుడ్లు, గడువు దాటిన పాలు పంపిణీ చేసిన సంబంధిత సూపర్వైజర్లు పట్టించుకోకపోవడంతో అవి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సూపర్వైజర్ నిర్లక్ష్యంతో లబ్ధిదారులు నాసిరకం పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో అనారోగ్య పాలు అయ్యే అవకాశాలు ఉన్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. దీని పైన ఉన్న అధికారులు స్పందించి నిర్లక్ష్యం వహించిన సూపర్వైజర్ల పైన సరఫరా చేసిన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలి పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
జగిత్యాల పట్టణ 18 వ వార్డు హనుమాన్ వాడకు చెందిన పులి శెట్టి



సంధ్యారాణి రవీందర్, కూరపాటి లక్ష్మి లక్ష్మీనారాయణ ,36 వ వార్డు భీష్మ నగర్ చెందిన బింగి కవిత శంకర్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్య ప్రణవ్,కౌన్సిలర్ లు కూతురు శేఖర్ కోరే గంగమల్లు,డిష్ ప్రసాద్,కౌన్సిలర్ లు,వార్డు నాయకులు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**
వరి ధాన్యం కొనుగోళ్ల రైతులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.మెటుపల్లి మండలంలోని ఆత్మకూర్, ఆత్మ నగర్,వెల్లుల్ల గ్రామాల్లో వరి ధ్యాన్య కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ..వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం,నిల్వ,రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే రాష్ట్రంలో, జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు,టార్పలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని,ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద,కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.ఈపరిశీలనలో తహసీల్దార్ నీత,ఆర్‌ఐ ఉమేష్,ఏపిఎం అశోక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## రానున్న 15 రోజులు కీలకంకలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త**
:ధాన్యం కేటాయించిన రైస్ మిల్లులలో దిగుమతి ప్రక్రియ వేగవంతం చేసి కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారంకలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, రైస్ మిల్లర్స్, ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు రవాణా ప్రక్రియలో మరింత వేగం పెరుగుతుందని తెలిపారు. అధికారులు, మిల్లర్లు, రవాణాదారుల సమన్వయంతోనే కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయగలమన్నారు. కొనుగోళ్ల ప్రక్రియ వేగానికి మిల్లర్లు సాధ్యమైన మేర ఎక్కువమంది హమాలీలను ఏర్పాటు చేయాలని అన్నారు. మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రానున్న రెండు వారాల్లో పెద్ద మొత్తంలో ధాన్యం సేకరించాల్సి ఉంటుందని, అందుకు తగిన రీతిలో అందరూ సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ మహేశ్వర్, పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, డిఆర్డిఓ శ్రీధర్, డిసిఓ రామానుజాచారి, అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికల్లో పెద్దపల్లి జిల్లా విద్యార్థుల ప్రభంజనం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో హనుమకొండలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికల్లో పెద్దపల్లి జిల్లాకు చెందిన 7 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ సోమవారం ఈ వివరాలను వెల్లడించారు. ఏప్రిల్ 26, 27 తేదీల్లో జరిగిన ఈ ఎంపికల్లో జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ కు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహించే కౌన్సెలింగ్ కు హాజరు కావాలని సూచించారు. కౌన్సెలింగ్ సమయంలో విద్యార్థులు తమ ఆధార్ కార్డు, ఎస్సెస్సీ మెమో, స్పోర్ట్స్ సర్టిఫికెట్లు, ట్రాన్స్ ఫర్ సర్టిఫికేట్ (టీసీ), జిల్లా స్థాయి సర్టిఫికెట్లు మరియు 5 పాస్ పోర్ట్ సైజు ఫోటోలను తప్పనిసరిగా తీసుకురావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 9963960063 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు. ఎంపికైన వారిలో గోదావరిఖనికి చెందిన ఆరెల్లి హిమాన్ష్, అంతర్గాంకు చెందిన కథెరమల్ల శ్రేనిక్, అమర్ నగర్ కు చెందిన కుక్కల శివ కేశవ, రామగుండంకు చెందిన పటి బండ్ల వికుల్, ఓదెలకు చెందిన గోపతి అనన్య, సుల్తానాబాద్ కు చెందిన తంగెళ్ల శ్రీహిత మరియు పెద్దపల్లికి చెందిన చెర్ల ఆకాంక్ష ఉన్నారని వివరించారు.

## పెద్దపల్లి జిల్లాలో చర్చ్ పాస్టర్స్ ఫెలోషిప్" ఆవిర్భావం








గోదావరిఖని, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లా పాస్టర్ల ఆధ్వర్యంలో గోదావరిఖని 7బి కాలనీలోని జాయ్ అండ్ జాయిస్ మినిస్ట్రీస్‌లో సోమవారం "చర్చ్ పాస్టర్స్ ఫెలోషిప్" పేరుతో నూతన పాస్టర్స్ ఫెలోషిప్‌ను ఏర్పాటు చేశారు. జిల్లాలోని పాస్టర్ల ఐక్యత, సంక్షేమం, ఆత్మీయ సేవా కార్యక్రమాల అభివృద్ధి లక్ష్యంగా ఫెలోషిప్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రెవ. డా. ఎం. ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా పాస్టర్ ఇంజం డేవిడ్, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ జి. థామస్, సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ జె. శ్రీనివాస్ పాల్, ఖజాంచిగా పాస్టర్ ఎల్. రాజేష్ బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిటీ సభ్యులకు జిల్లా పాస్టర్లు అభినందనలు తెలియజేశారు. పాస్టర్ల సంక్షేమంతో పాటు సంఘాల ఆత్మీయాభివృద్ధికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా వారోత్సవాలు డిజిటల్ బోర్డుల ప్రారంభం..

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల సుల్తానాబాద్‌లో ఈనెల 11 నుంచి 17 వరకు ఇంటర్ విద్యా ప్రణాళిక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నల్లా రామచంద్రరెడ్డి తెలిపారు. వారోత్సవాల తొలి రోజు కళాశాలలో డిజిటల్ బోర్డులు, ఆధునిక బోధన పరికరాలను ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై 202627 విద్యాసంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌పి), డిజిటల్ డిస్‌ప్లే పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయని, విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారిణి డి. కల్పన మాట్లాడుతూ కళాశాల ఆధునికీకరణలో భాగంగా డిజిటల్ బోధన, ఆన్‌లైన్ తరగతులు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. "ఈచ్ వన్ క్యాచ్ ట్ూ" నినాదంతో అడ్మిషన్లు పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను ప్రోత్స హించాలని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ టీజీ మోడల్ స్కూల్లో ఉచిత సమ్మర్ క్యాంప్ ప్రారంభం

జూలపల్లి, ప్రభాతవార్త:






పెద్దాపూర్ గ్రామంలో సోమవారం పిఎం శ్రీ పథకం కింద జూలపల్లి మండలం పెద్దాపూర్ లోని తెలంగాణ గవర్నమెంట్ మోడల్ స్కూల్ (టీజీఎంఎస్)లో నేడు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరిట విద్యా వారోత్సవం, ఉచిత సమ్మర్ క్యాంప్ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ సరస్వతి, సర్పంచ్ తొగరు శ్రీనివాస్, ఉప సర్పంచ్ జె. కె. యాదవ్, ప్రిన్సిపల్ వి. సరిత, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. క్యాంప్ వివరాలు : ఈ సమ్మర్ క్యాంప్ మే 11, 2026 నుండి మే 25, 2026 వరకు 15 రోజుల పాటు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించబడుతుంది. గత విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదివిన విద్యార్థులు ఈ క్యాంప్‌లో పాల్గొనడానికి అర్హులు. నేర్పించే కార్యక్రమాలు : ఆర్ట్స్ / డ్రాయింగ్, చెస్ / ఇండోర్ గేమ్స్, యోగా ఫిట్‌నెస్, కరాటే, కంప్యూటర్ స్కిల్స్, రీడింగ్, స్టోరీ టైమ్, మ్యూజిక్, అవసరమైన ఇతర కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఆసక్తిగల విద్యార్థులకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి : 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల యాజమాన్యం కోరుతోంది. ఇది పూర్తిగా ఉచితం కావున తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా పంపించి, వారి భవిష్యత్తును మరింత ప్రకాశవంతం చేయాలని విజ్ఞప్తి చేయడమైనది. అధిక సమాచారానికి పాఠశాల ప్రిన్సిపల్ వి. సరిత ని సంప్రదించండి.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీ సభలో జూలపల్లి చిన్నారుల లవకుశ ప్రదర్శన

జూలపల్లి, ప్రభాతవార్త:





న్న జరిగిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభలో పెద్దపల్లి జిల్లాకు చెందిన జూలపల్లి పంచాయతీ కార్యదర్శి అనంతుల జ్యోతి లచ్చయ్య ల కుమార్తె ప్రజ్ఞశ్రీ, మేనకోడలు వేముల సహస్రలు ప్రదర్శించిన లవకుశ నృత్య రూపకం సభలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయ భారతీయ సంస్కృతి, పురాణ గాథలను ప్రతిబింబిస్తూ చిన్నారులు అద్భుతంగా ప్రదర్శన ఇచ్చి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సభకు హాజరైన ప్రజలు, నాయకులు ఈ ప్రదర్శనను ప్రశంసిస్తూ చిన్నారుల ప్రతిభను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా అపారమైన ప్రతిభ ఉందని ఈ ప్రదర్శన మరోసారి నిరూపించింది. ఈ సందర్భంగా బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, దేశ ప్రధానమంత్రి సభ వేదికపై జూలపల్లి చిన్నారులు తమ ప్రతిభను చాటుకోవడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. చిన్నారుల కృషి, గురువుల మార్గదర్శకం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ స్థాయి ప్రదర్శన సాధ్యమైందని అన్నారు. అలాగే, ఈ ప్రదర్శన విజయవంతంగా నిర్వహించడానికి బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్ నాగపురి రాజమోళి గౌడ్ ప్రత్యేక చొరవ కీలక పాత్ర పోషించారని, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని, గ్రామీణ ప్రతిభను వెలుగులోకి తీసుకురావడానికి ప్రభుత్వం, సమాజం కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శన ద్వారా జూలపల్లి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని, ఇది పెద్దపల్లి జిల్లా ప్రజలకు గర్వకారణమని తెలిపారు.

## భవిత కేంద్రం ప్రారంభించిన సర్పంచ్






జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం భవిత కేంద్రం ను గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెల్లా కనకయ్య యాదవ్, ఎంఈఓ సరస్వతి, జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం, ఎంపిహెచ్ఎస్ హెచ్ఎం, ఉపాధ్యాయులు, ఐఈఆర్పి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ విద్య ద్వారా మరింత అభివృద్ధి

మంథనిరూరల్ ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్య ద్వారా విద్యార్థులు విద్యారంగంలో మరింత ముందుకు వెళ్తారని మంథని మండలం కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ అన్నారు. సోమవారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రజా పాలన ఉత్సవాలలో భాగంగా స్మైల్ ఫౌండేషన్ ఎన్జీవో వారి సౌజన్యంతో స్కూలుకు అందించిన ఎల్జి టీవీని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డిజిటల్ విద్యా ద్వారా విద్యార్థులకు సహకరించిన స్మైల్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలుపారు. ప్రధానోపాధ్యాయులు నలుమాసు హరిప్రసాద్ మాట్లాడుతూ డిజిటల్ విద్యా ద్వారా ప్రపంచంలోనే నాలుగు మూలల ఇంతలో విశేషాలు పరంగా తరగతి గదిలోనే విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచం మొత్తం చూపించడానికి డిజిటల్ విద్యా విధానం ఉపయోగపడుతుందన్నారుఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు వంగల కీర్తన, పాఠశాల ఉపాధ్యాయులు రాధిక సావిత్రి శ్రీలత వెంకటేశ్వర్లు సంపత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంథని మధునయ్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అభిమాన నేత పేరుతో పచ్చబొట్టు.. మంత్రితో పుట్టినరోజు వేడు

ముత్తారం, ప్రభాతవార్త:



ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు జక్కుల సాయి గౌడ్ తన అపరిమితమైన అభిమానాన్ని చాటుకున్నాడు. మంత్రి పేరును తన చేతిపై పచ్చబొట్టుగా వేయించుకొని తన అభిమాన నేతపై ఉన్న అభిమానాన్ని నిరూపించుకున్నాడు. సోమవారం సాయి గౌడ్ తన జన్మదినం సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కలిసి ఆయన ఆశీర్వాదాలు పొందారు. చేతిపై ఉన్న పచ్చబొట్టును మంత్రికి చూపించి తన అభిమానాన్ని వివరించారు. ఆ యువకుడి అభిమానం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సాయి గౌడ్‌తో కేక్ కోయించి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో నిమగ్నమైన మంత్రి శ్రీధర్ బాబు తన రోల్ మోడల్ అని, అందుకే ఆయన పేరును పచ్చబొట్టుగా వేయించుకున్నట్లు సాయి గౌడ్ పేర్కొన్నారు. అభిమాన నాయకుడి సమక్షంలో పుట్టినరోజు జరుపుకోవడం మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందని ఆ యువకుడు ఆనందం వ్యక్తం చేశారు.

# అక్రమ పట్టాలపై రైతుల పోరు..

## కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన పేద రైతులు తమ భూములకు పట్టాలు కావాలని డిమాండ్ చేస్తూ సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పోతారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 59, మైదంబండ గ్రామ శివారులోని సర్వే నంబర్ 113లో కొందరు అక్రమార్కులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు పొందారని రైతులు ఆరోపించారు. ఎలాంటి అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండా అక్రమంగా పొందిన ఈ పట్టాలను వెంటనే రద్దు చేయాలని కోరారు. గత 50 సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటున్న తమకు కాకుండా, అధికారులను మోసం చేసి అక్రమంగా పట్టాలు సృష్టించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ పట్టాలతో బ్యాంకుల నుండి పొందిన మార్ట్ గేజ్ మరియు క్రాప్ లోన్లు, రైతుబంధు మరియు రైతు భరోసా నగదును రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని విన్నవించారు. రెవెన్యూ శాఖలో పనిచేసిన మాజీ వీ.ఆర్.ఏ సహకారంతోనే ఈ అక్రమాలు జరిగాయని, దీనివల్ల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్ వేణు మాట్లాడుతూ, వారం రోజుల్లో విచారణ జరిపి అక్రమార్కులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉష, దళిత సంఘం నాయకులు ఉట్ల శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో టీఎన్జీఓ నూతన శాఖల ఎన్నికలు ఏకగ్రీవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ సంఘం నూతన శాఖల ఎన్నికల ప్రక్రియ సోమవారం ఉత్సాహంగా ముగిసింది. పెద్దపల్లి అర్బన్, పెద్దపల్లి రూరల్ (కలెక్టరేట్ వింగ్) శాఖలకు సంబంధించి 20262029 కాలపరిమితికి గాను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ సమక్షంలో ఈ ఎన్నికల ప్రక్రియ జరిగింది. ఎస్. మహేందర్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించి నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా అర్బన్ శాఖ అధ్యక్షునిగా ఎర్ర పురుషోత్తం రెడ్డి, కార్యదర్శిగా పూర్ణ చందర్, కోశాధికారిగా అంజయ్య ఎన్నికయ్యారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా లక్ష్మణ్, శరత్, సర్వర్, తనూరయి, శ్రీనివాస్, అశోక్, తిరుపతి, రమేష్, మార్గరెట్, సురేందర్, అనిల్, రఫీ, శ్రీకాంత్, క్రాంతి కుమార్, శివరామకృష్ణలు ప్రమాణ స్వీకారం చేయగా.. వినయ్, సంతోష్, తిరుపతి, రమాకాంత్ లు నామినేటెడ్ సభ్యులుగా బాధ్యతలు చేపట్టారు. అలాగే రూరల్ శాఖ అధ్యక్షునిగా అమరేందర్ రెడ్డి, కార్యదర్శిగా ప్రేమ్ సాగర్, కోశాధికారిగా రామచంద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజేశం, గంగారెడ్డి, శ్రీనివాస్, రమాదేవి, రవితేజ, దేవేందర్, రాజశేఖర్, మంగ, రాజమణి, సంతోష్, ప్రమోద్, సాయి చరణ్, ప్రకాష్, రాజు, శ్రీనివాస్ లు కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన 18 మంది సభ్యులకు బొంకూరి శంకర్ ప్రొసీడింగ్స్ అందజేసి సన్మానించారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ.. అర్బన్ మరియు రూరల్ శాఖలు జిల్లా సంఘానికి రెండు కళ్లలాంటివని, ఎన్నికైన ప్రతి నాయకుడు నిస్వార్థంగా పనిచేస్తూ ఉద్యోగుల సమస్యలను జిల్లా సంఘం దృష్టికి తీసుకురావాలని కోరారు. టీఎన్జీఓ సంఘం ప్రతి ఉద్యోగికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం బాధ్యులు కొమురయ్య, సందీప్ రెడ్డి, శ్రీధర్, నిశాంత్, ప్రవీణ్, రమేష్, సరిత, సౌమ్య, శిల్ప మరియు స్వప్న పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి.



ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలం పొత్కపల్లి గ్రామానికి చెందిన జంగ రాజు తండ్రి మల్లయ్య 29 అను వ్యక్తి వ్యవసాయము మరియు వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవిస్తాడు గత నాలుగు సంవత్సరాలుగా అతిగా మద్యానికి అలవాటు పడినాడు కూలి పని చేసిన డబ్బులు అన్ని మద్యానికి ఖర్చు చేసేవాడు మద్యానికి డబ్బులు సరిపోకపోతే ఇంటికి వచ్చి తండ్రితో గొడవ పడి డబ్బులు తీసుకొని మళ్లీ మద్యం తాగేవాడు డబ్బులు ఇవ్వకుంటే తండ్రితో గొడవ పడుతూ డబ్బులు ఇవ్వకుంటే ఎవరి పేరైనా రాసి చచ్చిపోతా అని బెదిరించేవాడు గతంలో కూడా ఒకసారి పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు ఈరోజు ఉదయం 3 గంటలకు మద్యం తాగి ఇంటికి వచ్చాడు మళ్లీ మధ్యాహ్నం డబ్బులు కావాలని గొడవ చేశాడు ఎందుకు గొడవ చేస్తున్నావని తండ్రి మందలించినందుకు ఎటో వెళ్లిపోయాడు ఆ తర్వాత తండ్రి వెతుకుతూ ఉండగా సుమారు నాలుగు గంటల 30 నిమిషాలకు తమ ఇంటి దగ్గర ఉన్న ఖాళీ స్థలంలోని వేప చెట్టుకు ఉరివేసుకొని వేలాడుతూ ఉండగా కిందికి దింపి చూసేసరికి ప్రాణం పోయింది మృతుడు రాజు అతిగా మద్యానికి అలవాటు పడి మద్యానికి డబ్బులు ఇవ్వలేదని తండ్రి తో గొడవ పెట్టుకొని తీవ్ర మనస్థాపానికి గురి అయ్యాయి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడు మృతుడు మరణం పై ఎలాంటి అనుమానం లేదు అని మృతుని తండ్రి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు

## కొండగట్టుకు కాలినడకన బయలుదేరిన కౌన్సిలర్ తిరుపతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా సోమవారం సాయంత్రం 13వ వార్డు కౌన్సిలర్ సిద్ద తిరుపతి హనుమాన్ మాల ధరించిన స్వాములతో కలిసి కొండగట్టుకు కాలినడకన బయలుదేరారు. భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన ఈ యాత్రలో స్వాములు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. యాత్ర ప్రారంభానికి ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ స్వామిని ప్రార్థించారు. ప్రతి ఏడాది హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టుకు కాలినడకన వెళ్లడం ఆనవాయితీగా కొనసాగుతోందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, యువకులు, హనుమాన్ మాల స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బీఎస్పీ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షులు గా ఏట సంపత్

మంథని ప్రభాతవార్త :



బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఏట సంపత్ ను సోమవారం నియమించినట్లు ఆ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవి కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆదేశాల మేరకు బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షులు గా ఏట సంపత్ ను నియమించడం జరిగినదని ఆయన పేర్కొన్నారు. సందర్భంగా సంపత్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీని గడపగడపకు తీసుకువెళ్లి మహనీయుల ఆశసాధనే లక్ష్యంగా ముందుకు సాగడంతో పాటు, వారు మనకు చూపిన మార్గంలో మా యొక్క ప్రయాణాన్ని కొనసాగిస్తామని ఆయన అన్నారు. నా యొక్క నియామకానికి సహకరించిన జిల్లా కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు,

## బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి
## మాజీ జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్



మంథని ప్రభాతవార్త:

బిజెపి పార్టీ నాయకుడు, కేంద్ర హోం సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని భూపాలపల్లి మాజీ జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని రాజా గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేసిన బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒకటై మహిళలకు తీరని అన్యాయం చేస్తున్నాయన్నారు. మహిళలకు అండగా ఉంటామని, రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఇద్దరు కలిసి ఆ మైనర్ బాలిక కుటుంబాన్ని నాశనం చేయాలని చూస్తున్నారన్నారు. అందులో భాగంగానే భగీరథను అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. భగీరథను అరెస్టు చేయకుంటే బిఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం బండి సంజయ్ ని మంత్రి పదవి నుండి భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యురాలు తగరం సుమలత శంకర్ లాల్, మంథని నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గీతా బాయి, మహిళ నాయకురాళ్లు పుప్పాల భాగ్యలక్ష్మి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా వారోత్సవాలు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు మొదటి రోజు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముత్తారం గ్రామ సర్పంచ్ రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధికి సంబంధించి నూతనంగా ఏర్పాటు చేసిన ప్యానెల్ బోర్డులు, వాల్ పోస్టర్లను సర్పంచ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కళాశాల పురోగతిపై ప్రిన్సిపాల్ శ్రీధర్ వివరిస్తూ, ప్రజా ప్రతినిధుల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. కళాశాల అధ్యాపక బృందం, ఇతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

ి పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

గోదావరిఖని పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా గాంధీ చౌరస్తా ప్రాంతంలో ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించామని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌరస్తాలో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ఈ తనిఖీలు చేపట్టామన్నారు. తనిఖీల్లో భాగంగా వాహనదారులకు డ్రంక్ అండ్



డ్రైవ్ పరీక్షలు నిర్వహించామని, అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేసి వాహనాల పత్రాలను పరిశీలించామని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించామని చెప్పారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, హెల్మెట్, సీటుబెల్ట్



ధరించడం వల్ల ప్రాణాపాయం తప్పుతుందని సూచించారు. పట్టణంలో ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ఇంద్రసేనారెడ్డి కోరారు. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ అఫజాలోద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మోకింగ్ జోన్లపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

ి పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త:

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ స్మోకింగ్ జోన్లు, పాన్ షాపులు, పబ్లిక్ ప్రదేశాలలో స్మోకింగ్ చేసే ప్రాంతంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ స్వయంగా గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, ఆఫజాలోద్దీన్ తో కలిసి తనిఖీ లు చేపట్టారు. తనిఖీల సందర్భంగా స్మోకింగ్ జోన్లలో చట్టబద్ధ అనుమతులు నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలు, మైనర్లకు సిగరెట్లు లేదా ఇతర పొగాకు పదార్థాల విక్రయాలపై ప్రత్యేకంగా పరిశీలించారు. ఏసీపీ మాట్లాడుతూ,... టీ స్టాల్స్ ఏర్పాటు చేసి అక్కడ గ్రీన్ మ్యాట్ లను కట్టి చైర్స్ ఏర్పాటు స్మోకింగ్ జోన్ ల మాటున యువత ను చెడు మత్తు అలవాట్లకు బానిసలుగా మారుస్తున్నారని సమాచారం మేరకు ఆకస్మిత తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఏసీపి గారు తెలిపారు. ప్రజల, యువత ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాలు, ధూమపానం అలవాట్లకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. స్కూల్స్ కళాశాలలో దేవాలయాలు ఇతర ముఖ్య ప్రదేశాల 200 మీటర్ల వరకు షాప్ ల వద్ద స్మోకింగ్ చేయడం గాని గుట్కాలు తినడం కానీ నిషేధమని, ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మే షాపు నిర్వాహకులు ప్రజా ప్రదేశాల్లో ధూమపానం చేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. తల్లిదండ్రులు



తమ పిల్లలు ఉదయం సాయంత్రం వేళ టీ తాగడం కోసం అని ఇంట్లో చెప్పి స్నేహితులతో బయటకు వెళ్లి సిగరెట్ అలవాట్ చేసుకోవడం, దానితోపాటుగా గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడడం జరుగుతుంది. కావున తమ పిల్లల ప్రవర్తనను, స్నేహితుల కదలికలను, ప్రవర్తన లు ఎప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో వన్ టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజీ లో పెద్దపల్లి జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

స్వశక్తి సంఘాల బ్యాంకింగ్ కేజీ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అత్యున్నత ప్రతిభ కనబరిచినందుగాను రాష్ట్రంలో స్వశక్తిసంఘాల లింకేజీలో పెద్దపల్లి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. అందుకుగాను గురువారం రోజు హైదరాబాద్ ప్రజా భవన్ లో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకు లింకేజీ అవార్డుల కార్యక్రమంలో పంచాయతీరాజ్ మరియుగ్రామీణ అభివృద్ధి శాఖామాత్యులు దనసరి సీతక్క చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డును పెద్దపల్లి జిల్లా పక్షాన హాజరైన గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాలిందిని, అడిషనల్ డిఆర్డిఓ బి రవీందర్, డి పిఎం వెంకటరమణయ్య తోపాటు చైతన్య జ్యోతి జిల్లా సమాఖ్య కార్యదర్శి జె. శోభ అందుకున్నారు. జిల్లాలో గత ఆర్థిక సంవత్సరం 2025 2026 కు గాను 7716 స్వయం సహాయక సంఘాలకు గాను 477.86 కోట్ల లక్ష్యాన్ని జిల్లాకు నిర్దేశించగా, అందుకుగాను 6851 స్వశక్తిసంఘాలకు 454.66 కోట్ల లక్ష్యాన్ని సాధించి రాష్ట్రస్థాయిలో స్వయం సహాయక సంఘాల కవరేజీలో మొదటి స్థానంలో నిలిచింది. స్వ శక్తి సంఘాలకు బ్యాంకులు కేజీని అందించి వారి ఆదాయ వృద్ధి మరింత మెరుగుపరచడానికి జిల్లాలోని సెర్ప్ సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేసి సశక్తి సంఘాల లింకేజీలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపారు. అదేవిధంగా సంఘాల రీపేమెంట్ విషయంలో కూడా జిల్లా రాష్ట్రంలో కేవలం 0.85 శాతం ఎన్పీఏ ఉండడం వల్ల రిపేమెంట్లో కూడా అగ్రస్థానంలో నిలిచింది అదేవిధంగా గత ఆర్థిక సంవత్సరంలోనే స్త్రీ నిధి మహిళా బ్యాంకు ద్వారా కూడా సస శక్తి సంఘాలకు పెద్ద ఎత్తున లోన్ లిపించడం మరి మరియు రికవరీ చేయడంలో కూడా పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రభాగాన నిలిచి స్త్రీనిధి జనరల్ బాడీ సమావేశంలో అవార్డులను అందుకోవడం జరిగింది. సర్ప సిబ్బంది అందరూ సమిష్టిగా ఇదే స్ఫూర్తితో పనిచేసి పెద్దపల్లి జిల్లాను అన్ని అంశాలలో అగ్రభాగా న నిలపాలని ఈ సందర్భంగా సెర్ప్ సిబ్బంది అందరిని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష అభినందించారు.

## రైతు రిజిస్ట్రీ నమోదు 100 శాతం పూర్తి చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రైతు రిజిస్ట్రీ నమోదు 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో శ్రీ హర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి రైతు రైతు రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతు రిజిస్ట్రీ భవిష్యత్తులో యూరియా, సబ్సిడీ విత్తనాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు అనుసంధానం కానున్నందున ఒక్క రైతు కూడా నమోదు కాకుండా మిగలకుండా చూడాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో రైతు రిజిస్ట్రీ నమోదు 80 శాతం మాత్రమే పూర్తైందని, ముఖ్యంగా శ్రీరాంపూర్, పెద్దపల్లి మండలాల్లో 70 శాతానికి పరిమితమైందని తెలిపారు. ప్రతి ఏఈఓ ప్రతి రోజూ కనీసం 10 మంది రైతుల నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్రాప్ బుకింగ్ 100 శాతం పూర్తి అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి అర్హులైన ప్రతి రైతుకు ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో పెండింగ్‌లో ఉన్న రైతు బీమా దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, రైతు కుటుంబాలందరికీ పథకం ప్రయోజనం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతు బీమా ప్రతిపాదనలు ఆలస్యం లేకుండా వెంటనే పంపించాలని సూచించారు. వచ్చే సీజన్‌లో యూరియా కొరత తలెత్తకుండా ముందస్తు



ప్రణాళికతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ఏఈఓల హాజరు 100 శాతం ఉండేలా ఎఫ్‌ఎల్‌ఎన్ చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల వేగాన్ని వెంటనే పెంచాలని, ధాన్యం నాణ్యతను నిబంధనలకు అనుగుణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఎఫ్ఏక్యూ నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. చివరి బస్తా ధాన్యం కొనుగోలు అయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఎంఏఓలు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో సమ్మర్ క్యాంపు ప్రారంభం



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో టిఫైబర్ సంస్థ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించే సమ్మర్ క్యాంపు సోమవారం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా విద్యాధికారి శారదా ముఖ్య అతిథిగా హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈఓ శారదా మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఇటువంటి క్యాంపులు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ముఖ్యంగా మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) తో పాటు రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై ఈ శిబిరంలో అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో సాంకేతిక రంగంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్, సిఆర్పి బాలసాని వెంకటేశం మరియు టిఫైబర్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. వారం రోజుల పాటు సాగే ఈ శిక్షణలో విద్యార్థులకు ప్రయోగాత్మక పద్ధతుల్లో బోధన ఉంటుందని అధికారులు వెల్లడించారు.

## పేద రైతులకు పట్టాలిచ్చే వరకు బీసీ జేఏసీ పోరాటం ఆపదు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన నిరుపేద రైతులకు రావాల్సిన భూములను అక్రమార్కులు తప్పుడు పట్టాలతో కాజేయడం అత్యంత దుర్మార్గమని బీసీ జేఏసీ జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉష తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన రైతుల ధర్నాలో ఆమె పాల్గొని ప్రసంగించారు. గత 50 సంవత్సరాలుగా భూమిని నమ్ముకుని, చెమటోడ్చి సాగు చేసుకుంటున్న అసలైన సాగుదారులను కాదని, కొందరు అక్రమార్కులు ఏసీసీ (అసైన్మెంట్ కమిటీ) ఆమోదం లేకుండానే పట్టాలు ఎలా పొందారని ఆమె అధికారులను నిలదీశారు. ముత్తారం మండలం పోతారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 59 మరియు మైదంబండ గ్రామ శివారులోని సర్వే నంబర్ 113 భూముల్లో జరిగిన ఈ భారీ కుంభకోణం వెనుక రెవెన్యూ అధికారుల హస్తం స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. అక్రమ పట్టాలతో బ్యాంకుల నుండి మార్ట్ గేజ్ లోన్లు, క్రాప్ లోన్లు, రైతుబంధు మరియు రైతు భరోసా నగదును పొందుతూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అక్రమార్కులు లూటీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. తక్షణమే ఈ అక్రమ పట్టాలను రద్దు చేసి, బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పేద రైతులకు పట్టాలు ఇచ్చి న్యాయం చేసే వరకు బీసీ జేఏసీ అండగా ఉండి పోరాడుతుందని ఈ సందర్భంగా దాసరి ఉష స్పష్టం చేశారు.

## ఓదెల కేజీబీవీలో సమ్మర్ క్యాంప్.

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో సమ్మర్ క్యాంపు నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ జిల్లా విద్యాశాఖ అధికారి జి శారద ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ సిహెచ్ మల్లేశం గౌడ్,జిఈసిఓ జి కవిత మండల విద్యాధికారి వై రమేష్ జిల్లాలోని 10 కేజీబీవీ పాఠశాల ల స్పెషలాఫీసర్లు ,పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కే జ్యోతి బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు ఈ క్యాంపులో జిల్లాలోని 10 కేజీబీవీల విద్యార్థినిలు మొత్తం 100 మంది కి క్యాంపు సౌకర్యం కలదు ఈ క్యాంపులో డాన్స్ మ్యూజిక్ కంప్యూటర్ నేర్పించడం స్పోర్ట్స్ ఏదైనా ప్రత్యేక క్రీడా స్పీడ్ మ్యాథ్స్ స్పోకెన్ ఇంగ్లీష్ పెయింటింగ్ వంటి ఆక్టివిటీస్ నేర్పించబడతాయని అన్నారు

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**రాబోయే 15 రోజుల్లో 90 మ్యాపింగ్ పూర్తి చేయాలి**

**ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి**

**వీవీఐపీ ,వీఐపీ, ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి**






పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను 2002 ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రాబోయే 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్, అశ్వారావుపేట వంటి నియోజకవర్గాలు ఇప్పటికే 80 శాతానికి పైగా మ్యాపింగ్ పూర్తి చేశాయని తెలిపారు. ఒడిశా రాష్ట్రం ఇప్పటికే 90 శాతం, కర్ణాటక 81 శాతం, మహారాష్ట్ర 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేశాయని, తెలంగాణ ఇంకా వెనుకబడి ఉందని పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను అన్ని వనరుల నుంచి గుర్తించి నియమించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ ఫారాల పంపిణీ, సేకరణపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, ఏ నిజమైన ఓటరు తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రముఖుల పేర్లు మిస్ అయ్యాయనే సంచలన వార్తలు రాకుండా చూడాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి నియమిస్తున్నామని, రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి అర్హ ఓటరు పేరు సక్రమంగా మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, ఎన్నికల విభాగం అధికారి విజయ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలవడం ఈజీనే...!

**రశీదుకోసం మాత్రం గంటలపాటు నిరీక్షణ తప్పదు..!!**

**- నత్తనడక ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ**

**- ప్రజావాణిలో ఫిర్యాదు దారుల ఇబ్బందులు**





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సమస్యలను వినేందుకు కలెక్టర్‌ను కలిసే ప్రక్రియ తక్కువ సమయంలో పూర్తవుతున్నప్పటికీ, ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి రశీదు పొందేందుకు మాత్రం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు. ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వాటిని కంప్యూటర్‌లో నమోదుచేసే ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఎక్కువసేపు నిలబడాల్సి వస్తోందని తెలిపారు. ప్రజావాణి కేంద్రంలో సరైన క్యూలైన్ వ్యవస్థ లేకపోవడం, కంప్యూటర్ల కొరత, సిబ్బంది తక్కువగా ఉండడంవల్ల సమస్య మరింత తీవ్రంగా మారిందని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. కొంతమంది ఉదయం వచ్చినప్పటికీ మధ్యాహ్నం వరకు రశీదు అందక వేచిచూడాల్సి వచ్చిందని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాల్సిన ప్రజావాణి కార్యక్రమం రశీదు ప్రక్రియలో జాప్యంతో ప్రజలకు ఇబ్బందిగా మారిందని అభిప్రాయపడ్డారు. అధికారులు తక్షణమే అదనపు సిబ్బందిని ఏర్పాటుచేసి, ఫిర్యాదుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# జన గణనపై అవగాహన ర్యాలీ

తరిగొప్పుల, మే 11 ప్రభాతవార్త :

జనగణనలో భాగంగా తరిగొప్పుల మండల తహసిల్దార్ మోసిన్ ముజేతబా ఆధ్వర్యంలో సోమవారం మండల ప్రధాన కూడలి నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ జనాభాలెక్కల సేకరణ మొదటివిడత లో భాగంగా సోమవారం నుంచి గృహాలజాబితా గృహాల గణన జరుగుతుందని, దీనికోసమై మీ గృహాలకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు గా నియమించబడిన టీచర్లు వస్తారని, ప్రజలందరూ వారికి సహకరించి వారు అడిగిన సమాచారాన్ని అందించాలని కోరారు. ప్రభుత్వం ద్వారా వచ్చే ఏ పథకాలకు కూడా మీరు ఇచ్చే సమాచారం ద్వారా ఎటువంటి ఇబ్బంది ఉండదని, ఏ పథకం కూడా తొలగించ బడదని, కావున అందరూ నిస్సంకోచంగా సమాచారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచ్ చిలువేరి మహేందర్, ఎంఈఓ నెల్లుట్ల జానకి, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం మధుసూదన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రభుత్వ శాఖాధికారులు, పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాఠశాలలో వేసవి శిబిరం ప్రారంభం

తరిగొప్పుల, మే 11 ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పీఎంశ్రీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరివేద మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యావారోత్సవ సమ్మర్‌క్యాంప్ ను తరిగొప్పుల మండలకేంద్రంలోని



ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ నేటి నుండి అనగా సోమవారం నుంచి ఈనెల 25వరకు వారం రోజులపాటు సమ్మర్ క్యాంప్ నిర్వహించబడునని, విద్యార్థుల ఉన్నత చదువులకు, సర్వతోముఖాభివృద్ధికి ఈ వేసవి శిభిరం దోహద పడుతుందని, విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే కాకుండా క్రీడలు, కళలపట్ల కూడా అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను శిబిరాలకు పంపి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గొప్పఅవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. కార్యక్రమానికి తరిగొప్పుల గ్రామసర్పంచ్ అర్జులజ్యోతి, తహసిల్దార్ మోసిన్, మండల విద్యాశాఖ అధికారి ఎన్. జానకి, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తడిసన ధాన్యం కొనుగోలుపై రైతుల ఆందోళన

**- ఆర్డీవోను అడ్డుకున్న రైతులు**



జనగామ, మే 11 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలుచేయడంతో పాటు, ఇప్పటికే కాంటాచేసిన బస్తాలను వెంటనే తరలించాలని రైతులు అధికారులను వేడుకున్నారు. మార్కెట్‌లో తడిసిన ధాన్యం పదిహేనువేలకు పైగా బస్తాలు ఉండగా, వాటిని తరలించేందుకు కనీసం 15కు పైగా లారీల అవసరం ఉందని స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో మార్కెట్‌ను పరిశీలించేందుకు వచ్చిన ఆర్డీవో వాహనంను రైతులు అడ్డుకున్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనపై స్పందించిన జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి వెంటనే మార్కెట్‌కు చేరుకుని రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకుని, అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా వారికి హామీఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# పాఠశాలలో వేసవి శిబిరం ప్రారంభం

తరిగొప్పుల, మే 11 ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పీఎంశ్రీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరివేద మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యావారోత్సవ సమ్మర్‌క్యాంప్ ను తరిగొప్పుల మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ నేటి నుండి అనగా సోమవారం నుంచి ఈనెల 25వరకు వారం రోజులపాటు సమ్మర్ క్యాంప్ నిర్వహించబడునని, విద్యార్థుల ఉన్నత చదువులకు, సర్వతోముఖాభివృద్ధికి ఈ వేసవి శిభిరం దోహద పడుతుందని, విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే కాకుండా క్రీడలు, కళలపట్ల కూడా అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను శిబిరాలకు పంపి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గొప్పఅవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. కార్యక్రమానికి తరిగొప్పుల గ్రామసర్పంచ్ అర్జులజ్యోతి, తహసిల్దార్ మోసిన్, మండల విద్యాశాఖ అధికారి ఎన్. జానకి, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో మక్కల కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లాలో రైతులు తీసుకొస్తున్న మక్కలను త్వరితగతిన కొనుగోలు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత సంబంధిత అధికారులను ఆదేశించారు. మక్కల కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రవాణా, నిల్వల పరిస్థితులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆమె, రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కువసేపు వేచి ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోలు చేసిన మక్కలను వెంటనే గోడౌన్లకు తరలించే విధంగా లారీల సంఖ్యను పెంచాలని తెలిపారు. ప్రస్తుతం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, ఎక్కువ మొత్తంలో లారీలు వినియోగించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోడౌన్లలో వెంటనే దిగుమతి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, నీడ, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. డి ఏ ఓ భాస్కర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి టాపర్లకు ప్రతిభా పురస్కార్

**ఘనంగా సన్మానించిన ఎంఈఓ నాగభూషణం**

బీర్ పూర్ ప్రభాత వార్త.



ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బీర్పూర్ మండల విద్యాధికారి (ఎం.ఈ.ఓ) నాగభూషణం 'ప్రతిభా పురస్కార్' అవార్డులను అందజేసి ఘనంగా సన్మానించారు. మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థుల కృషిని అభినందిస్తూ, వారికి మెమెంటోలు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటుకు ధీటుగా ఫలితాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మండల పేరు నిలబెట్టాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాస్ రెడ్డి, సత్య రాజ్, వేణుగోపాల్ , మధుసూదన్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# 15 రోజుల్లో 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలి

**ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి**

**ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి**

**వీవీఐపీ ,వీఐపీ, ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను 2002 ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షి ంచారు. జిల్లా కలెక్టరేట్ నుండి



వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రాబోయే 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్, అశ్వారావుపేట వంటి నియోజకవర్గాలు ఇప్పటికే 80 శాతానికి పైగా మ్యాపింగ్ పూర్తి చేశాయని తెలిపారు. ఒడిశా రాష్ట్రం ఇప్పటికే 90 శాతం, కర్ణాటక 81 శాతం, మహారాష్ట్ర 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేశాయని, తెలంగాణ ఇంకా వెనుకబడి ఉందని పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను అన్ని వనరుల నుంచి గుర్తించి నియమించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ ఫారాల పంపిణీ, సేకరణపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, ఏ నిజమైన ఓటరు తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రముఖుల పేర్లు మిస్ అయ్యాయనే సంచలన వార్తలు రాకుండా చూడాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షి స్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి నియమిస్తున్నామని, రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి అర్హ ఓటరు పేరు సక్రమంగా మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల, మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, నరసింహా రావు, జివాకర్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారి కిషన్, తహసీల్దార్ లు, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 68**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 68 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారంప్రజల మనిషి

**ప్రగతి సారథిమంగేళలో గృహ ప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం మంగేళ గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు



ఇమ్మడి శ్రీలతభూమయ్యా దంపతుల నూతన గృహ ప్రవేశోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా, తన వంతుగా వారికి చీరను కానుకగా అందజేసి ఆశీర్వదించారు. పేదల సొంతింటి కల నెరవేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశరూ. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ భానుక సతీష్, సర్పంచ్ దీప కల్పన రామచంద్, పాక్స్ చైర్మన్ నవీన్ రావు, ఉప సర్పంచ్ సీతారం, మాజీ సర్పంచ్ నరేందర్, బనక శంకర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి భీమేష్, నాయకులు కేడిసిసి జిల్లా సభ్యులు రామచందర్ రావు, నాయకులు నరేష్, మల్లేశం, శంకర్ మరియు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు.

## అమ్మవారి వేడుకల్లో భక్తిపారవశ్యం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ వంజరిపల్లె గ్రామంలో శ్రీ దేవి సౌడాలమ్మ పట్నాలు, బోనాల పండుగ మహోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించి, పట్నాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ రావు రవి మధు గంగాధర్ శీలం ప్రవీణ్ చిన్న గంగారం గంగారెడ్డి సన్నిత్ రావు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షి ంచారు. స్థానిక భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో వంజరిపల్లె గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## ఘనంగా నేత్రదాత పూదరి ఈశ్వరమ్మ సంస్మరణ సభ...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట శివాలయం వీధి లో నేత్రదాత పూదరి ఈశ్వరమ్మ (80) సంస్మరణ సభను వారి నివాసంలో కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర దాతకు



నివాళులు అర్పించి ఆమె కుటుంబ సభ్యులందరికి సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. పూదరి ఈశ్వరమ్మ1 52026. రోజున వృద్ధాప్యం కారణంగా మరణించగా వారి నేత్రాలను దానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారు. సోమవారం నేత్రదాత నివాసములో పూదరి ఈశ్వరమ్మ సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం. నరహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులు మచ్చగిరి నరహరి గర్రెపల్లి వెంకటేశ్వర్లు (డీలర్)నేత్ర అవయవ శరీర దానాలపై సభకు వచ్చిన బంధుమిత్రులకు అందరికీ అవగాహన కల్పించి, కుమారులు కోడళ్ళు, కీర్తిశేషులు రవీందర్సుజాత, రాజులక్ష్మి ్మ, సంపతిరజిత. కూతురు అల్లుడు తోడేటి హేమలతశ్యాంసుందర్ కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు. ముస్త్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్, వంగల రమేష్, మద్దెర్ల సారంగపాణి, యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి.....

### బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలి...

### మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

పోక్సో కేసులో నిష్పక్ష విచారణ జరగాలంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలని తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణంలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూబండి సంజయ్ కుమారుడు భగీరత్ పై కేసు నమోదు చేసిన పోలీసులు, ఇంకా ఎందుకు అరెస్ట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఉన్నోడికి ఒక న్యాయం లేనోడికి ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాష్ట్ర హోమ్ శాఖను దగ్గర పెట్టుకున్న రేవంత్ రెడ్డి కుమ్మక్కై కేసును నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. మైనర్ బాలికకు న్యాయం చేయకుండా, బండి సంజయ్ కుమారుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. జరిగిన ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ పదవికి రాజీనామా చేయాలని, రేవంత్ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లేని యెడల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జమ్మికుంట పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి రాము, బచ్చు మాధవి శివ శంకర్, మాజీ కౌన్సిలర్ గాజుల భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ మాజీ ౖచెర్మన్ పొడేటి రామస్వామి, మద్ది సంపత్, వెంకటేశ్, జానీ, శ్రీధర్, రుస్తుం, వార్డ్ అధ్యక్షులు మల్లికార్జున్, సందీప్, సలీం, తదితరులు పాల్గొన్నారు.



## పీఎం శ్రీ మోడల్ స్కూల్‌లో సమ్మర్ స్పెషల్ క్యాంప్ ప్రారంభం

### "సెలవులు సద్వినియోగం చేసుకోండి" డీఈవో గిరిరాజు గౌడ్ పిలుపు

*కమలాపూర్: ప్రభాతవార్త.*

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, కమలాపూర్ వేదికగా నిర్వహిస్తున్న 15 రోజుల సమ్మర్ స్పెషల్ క్యాంప్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. మే 11 నుంచి 25 వరకు జరిగే ఈ శిబిరాన్ని హనుమకొండ జిల్లా విద్యాధికారి గిరాజు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ డీఈవో గిరాజు గౌడ్ విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశమిచ్చారు. "వేసవి సెలవులు అంటే కేవలం టీవీలు, ఫోన్లకు అతుక్కు




పోవడానికి కాదు. ఇవి మీ ప్రతిభను మీరే తెలుసుకునే సువర్ణావకాశం. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, కళలు, క్రీడలు, సైన్స్, వ్యక్తిత్వ వికాసం వైపు అడుగులు వేయాలి" అని సూచించారు. "పీఎం శ్రీ పాఠశాలల ఉద్దేశ్యం కేవలం మార్కులు తెప్పించడమే కాదు. సమాజానికి ఉపయోగపడే బాధ్యత గల పౌరులను తీర్చిదిద్దడమే. కుట్టు, అల్లికలు, చిత్రలేఖనం వంటి చేతి వృత్తులు నేర్చుకుంటే ఆత్మనిర్భరత పెరుగుతుంది. గేమ్స్, స్పోర్ట్స్, క్విజ్, స్టోరీ టెల్లింగ్ వల్ల ఆలోచనా శక్తి, మాట్లాడే ధైర్యం పెరుగుతాయి. మ్యాథ్స్, సైన్స్ ల్యాబ్ సందర్శనల ద్వారా పిల్లల్లో శాస్త్రీయ దృక్పథం ఏర్పడుతుంది" అని ఆయన వివరించారు. క్రమశిక్షణ, సమయపాలన, మర్యాద, సహకారం వంటి విలువలు కూడా ఈ శిబిరంలో భాగమని, వీటిని జీవితాంతం పాటించాలని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించి, రోజూ సమయానికి శిబిరానికి పంపించాలని కోరారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనిత మాట్లాడుతూ.. శిబిరం ద్వారా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను వెలికితీయడమే లక్ష్యమని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈబీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్, సుమాదేవి, ఏఎంవో మన్మోహన్, కమలాపూర్, ఎంఈఓ శ్రీధర్, గూడూరు సర్పంచ్ బండి వనజ కళాధర్, ఉప సర్పంచ్ మమత నాగరాజు, ఏఎంసీ చైర్మన్ కె.సరిత తో పాటు తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజావాణిలో పచ్చునూరు గ్రామస్థుల ఫిర్యాదు

*మానకొండూరు, ప్రభాతవార్త:*

మండలంలోని పచ్చునూరు గ్రామ పంచాయతీలో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయంటూ గ్రామస్థులు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామంలో జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు...అందులో గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ తన అధికార బలంతో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగాఉపాధి హామీ బాధ్యతలను పర్యవేక్షి స్తున్న కారోబార్ క్షేత్రస్థాయిలో పని జరగకుం డానే బిల్లులు డ్రా చేస్తున్నారని, ఉపాధి హామీ నిధులను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆ పిర్యాదులో ఆరోపించారు. పచ్చునూరు గ్రామంలో గత కొంతకాలంగా జరుగుతున్న ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, ప్రత్యేక అధికారిని నియమించి లోతైన విచారణ జరపాలని గ్రామస్థులు ఆ పిర్యాదులో కోరినట్లు పేర్కొన్నారు..



## 15 రోజుల వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### -- చైర్ పర్సన్ సుహాసిని

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

వేసవి కాలంలో 15 రోజుల పాటు జరిగే శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. సోమవారం



విద్యా వారోత్సవాల్లో భాగంగా హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎంఈఓ విడపు శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈ 15 రోజుల శిబిరం ద్వారా విద్యార్థిని, విద్యార్థులు ప్రయోజనం పొందాలని అన్నారు. విద్యార్థులు నైతిక విలువలతో పాటు క్రీడా నైపుణ్యాలను, కళల పట్ల అభిరుచిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోయిల్కార్ భారతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ కొలిపాక సునీత, ఏఈ రమేష్, ప్రధానోపాధ్యాయులు డిఎం తిరుమల, బొరగాల తిరుమల, జానపాటి ప్రదీప్, ఖైరున్నీసా, రాధిక, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వేల్పుల రత్నం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**-- చెల్పూర్ లో...**

హుజురాబాద్ మండలం చెల్పూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ రాజ సులోచన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ పోస్టులను మల్టీ జోనల్ కేడర్‌గా మార్చాలి

### -- ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖలో కేడర్ అసమానతలను తొలగించి, డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ పోస్టులను మల్టీజోనల్ కేడర్‌గా వర్గీకరించాలని తెలంగాణ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులకు ఆయన వినతిపత్రం అందజేశారు. గెజిటెడ్ హోదా పొందిన డిఎస్టిఓ పోస్టులను ఇతర శాఖల తరహాలోనే మల్టీ జోనల్ కేడర్‌లోకి తీసుకురావాలని, ప్రస్తుతం జోనల్ విధానం వల్ల పట్టణ, గ్రామీణ ప్రాంత ఉద్యోగుల మధ్య పదోన్నతుల్లో తీవ్ర వ్యత్యాసాలు ఉన్నాయి. దీనివల్ల 2014-16 బ్యాచ్ ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. కార్యాలయాల అసమాన పంపిణీ దృష్ట్యా జూనియర్ అసిస్టెంట్ పోస్టులను ఖికంటిగ్యూయస్ జిల్లా కేడర్‌గా మార్చాలని కోరారు. పరిపాలనా సౌలభ్యం, ఉద్యోగుల కెరీర్ పురోగతి కోసం ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

